తెలంగాణ
# నేత్రం
తెలుగు దినపత్రిక
ప్రజల కోసం పోరాటం

విలేకరులు కావలెను
అనతి కాలంలోనే తెలంగాణ అంతటా విస్తరించి ప్రజల మన్ననలు పొందుతున్న తెలంగాణ నేత్రం తెలుగు దినపత్రికలో పని చేసేందుకు సామాజిక అవగాహన, ప్రజా సమస్యలపై స్పందించాలనే ఆసక్తి ఉండి జర్నలిస్టుగా రాణించాలనుకునే వారికి ఇదొక చక్కటి అవకాశం. తెలంగాణ నేత్రం అన్ని మండల, నియోజకవర్గ కేంద్రాల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నది.
కనీస అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యం ఇవ్వబడును
వివరాలు పంపాలనుకునే వారు సంప్రదించగలరు
8985557050
telangananetram@gmail.com

Published from Telangana సంపుటి : 2 సంచిక : 60 ఆదివారం 10-11-2024 పేజీలు : 4 వెల: 5.00

# దళిత బంధుకోసం ధర్నా

- కౌశిక్ రెడ్డిపై దాడి అమానుషం
- పోలీసుల తీరును తప్పు పట్టిన కెటిఆర్
- పోలీసుల అదుపులో కౌశిక్ రెడ్డి

**కరీంనగర్, హుజురాబాద్, నవంబర్9(తెలంగాణ నేత్రం):** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేశారు. హుజూరాబాద్ నియోజక వర్గంలో దళిత బంధు రెండో విడత రాని వాళ్లు తనకు దరఖాస్తు ఇవ్వాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. దరఖాస్తు ఇవ్వడానికి వచ్చిన వారితో కలిసి స్థానిక అంబేద్కర్ చౌరస్తాకు బయలుదేరిన కౌశిక్ రెడ్డిని పోలీసులు అడ్డుకున్నారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్దకు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ధర్నాకు కౌశిక్ రెడ్డి యత్నించారు. ఈ క్రమంలో పోలీసులు, దళితుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. చివరకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇందుకు నిరసనగా వరంగల్ - కరీంనగర్ జాతీయ రహదారిపై దళిత కుటుంబాలు బైఠాయించి నిరసనకు దిగారు. దీంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి.

అనుచరగణం అడ్డుకున్నప్పటికీ పోలీసులు కౌశిక్ రెడ్డిని బల వంతంగా కారులోకి ఎక్కించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అస్వస్థతకు గురై స్పృహ స్పృహ ! కోల్పోయారు. వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ పరిస్థితులతో హుజురాబాద్ పట్టణంలో ఒక్కసారిగా పరిస్థితులు ఉద్రిక్తంగా మారిపోయాయి. దీంతో పోలీసుల తీరుకు వ్యతిరే కంగా బీఆర్ఎస్ నేతలు నిరసన వ్యక్తం చేస్తున్నారు.రెండో విడత దళిత బంధు నిధులు విడుదల చేయాలని నిరసన తెలియజేస్తే





పోలీసులు తనపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

తెలియజేశారు. శనివారం హుజరాబాద్ నియోజకవర్గం లో కేంద్రంలో దళిత బంధు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలియజేస్తున్న తనపై పోలీసులు దాడి చేశారన్నారు. ప్రస్తుతం తెలంగాణలో రాక్షస పాలన సాగుతోందని, త్వరలోనే ప్రజలు తగిన రీతిలో గుణపాఠం చెబుతార న్నారు. ప్రశ్నిస్తే దాడులు దాడులు చేయడం ప్రభుత్వానికి అలవాటైపో యిందన్నారు. తనపై దాడి చేసిన పోలీసుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పోలీసుల తీరును ఖండించిన హరీష్ రావు హుజురాబాద్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై పోలీసుల తీరుపై బీఆర్ ఎస్ నేత, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఖండించారు. "అంబేద్కర్ విగ్రహం సాక్షిగా, హుజురాబాద్ చౌరస్తాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై జరిగిన పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం" అని ట్విట్టర్ లో పోస్టు పెట్టారు. అలాగే దళిత బంధు లబ్ధిదారులకు రెండో విడత ఆర్థిక సహాయం చెల్లించాలని కోరడమే కౌశిక్ రెడ్డి చేసినా తప్పా అని ప్రశ్నించారు.

**ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై పోలీసులు అమానుషంగా దాడి**

హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై పోలీసులు అమానుషంగా దాడి చేశారని మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌశిక్ రెడ్డి-మిగతా 2లో

370 పునరుద్ధరణపై

# కాంగ్రెస్‌కు ఎందుకు ప్రేమ



- దేశమంతా ఒక్కటిగా ఉండడం ఇష్టం లేని కాంగ్రెస్
- ఏటిఎంలుగా మారిన కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు
- మహారాష్ట్ర ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు

**ముంబై,నవంబర్9(తెలంగాణ నేత్రం):** ఆర్టికల్ 370ని రద్దు చేసినా తిరిగి పునరుద్ధరించాలని కాంగ్రెస్ పట్టుబడు తోందని..అదంటే వారికి ఎందుకు అంత ప్రేమ అని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశ్నించారు. దేశమంతా ఒక్కటిగా ఉండడం వారికి ఇష్టం లేదన్నారు. అలాగే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను ఎటిఎంలుగా మార్చు కుందని దుయ్యబట్టారు. మహారాష్ట్ర ఎన్నికలుసమీపిస్తుండడంతో ప్రధాని నరేంద్ర మోదీ విస్తృతంగా ప్రచారాల్లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా నాందేడ్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని కాంగ్రెస్ పై విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర ప్రజలు భాజపా, మహాయుతికూటమికి మద్దతుగా ఓట్లు వేయాలని కోరారు. మహాయుతి ప్రభుత్వం మాత్రమే రాష్ట్రంలో వేగవంతమైన పురోగతిని తీసుకొస్తుం దన్నారు. ప్రతిపక్షం మహా వికాస్ అఘాడీ(ఓ÷ఎం) అంటే అవినీతి, వేల కోట్ల రూపాయల కుంభకోణాలకు కేంద్రమని ఆ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్ర భవిష్యత్తు కుంటుపడుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ర్యాలీల్లో ప్రదర్శించే రాజ్యాంగం అసలైనది కాదని..నకిలీదని మోదీ పేర్కొన్నారు. ఎరుపు రంగు అట్టవేసి ఉన్న ఖాళీ పేజీల పుస్తకాన్ని చూపిస్తూ..రాజ్యాంగం అని ప్రచారం చేస్తూ రాజ్యాంగాన్ని -మిగతా 2లో

మళ్లీ భారాస అధికారంలోకి

# రావడం ఖాయం

- పాలన అంటే ఆషామాషీ కాదు
- వాన్ని లోపలేద్దాం..వీన్ని లోపలేద్దాం అంటే కుదరదు
- మళ్లీ వందశాతం అదికారంలోకి రావడం ఖాయం
- 11 నెలల కాంగ్రెస్ పాలనతో ఏం కోల్పోయామో ప్రజలు గుర్తించారు
- పాలకుర్తి నియోజకవర్గ నేతలతో మాజీ సిఎం కెసిఆర్ మాటామంతీ

**గజ్వేల్,నవంబర్9(తెలంగాణ నేత్రం):** ఈ పదకొండు నెలల కాంగ్రెస్ పాలనలో ఏం కోల్పోయారో తెలంగాణ ప్రజలకు తెలిసొచ్చిందని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. మళ్లీ భారాస అధికారంలోకి వస్తుందని, రావాలని కూడా ప్రజలు చెబుతున్నారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గ భారాస నేతలతో కేసీఆర్ ఫామ్‌హౌజ్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ.. భారాస నేతలు హైరానా పడాల్సిన అవసరం లేదన్నారు. సమాజాన్ని నిలబెట్టి, నిర్మాణం చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం.. కూలగొడతామని పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతోందని మండిపడ్డారు. ప్రజలు బాధ్యత ఇస్తే.. అంతే బరువుతో సేవ చేయాలన్నారు. గతంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకంటే 90 శాతం ఎక్కువే చేశామని కేసీఆర్ స్పష్టం చేశారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఈ సందర్భంగా కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో 100 శాతం విజయం మనదే అని తెలిపారు. -మిగతా 2లో

ప్రధాని మోడీ

# అబద్దాల ప్రచారం ఆపాలి

- అప్పటి వరకు నిజాలు చెబుతూనే ఉంటాం
- మహారాష్ట్ర ప్రచారంలో సిఎం రేవంత్

**ముంబై,నవంబర్9(తెలంగాణ నేత్రం):** మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ.. తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రధాని అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. ఆయన అబద్దాలు మాననంత వరకు నిజాలు చెబుతూనే ఉంటామని అన్నారు. తెలంగాణలో ఇచ్చిన అన్ని హామీలు నేరవేరుస్తున్నామని.. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రధాని మోడీ పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. విభజన రాజకీయాలతో ప్రజల మధ్య బీజేపీ చిచ్చు పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం



సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంల మీటింగ్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ప్రభుత్వంపై ప్రధాని మోడీ అబద్దాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణలో ఇచ్చిన హామీలన్నీ నేరవేరుస్తామని స్పష్టం చేశారు. రైతులకు హామీ ఇచ్చిన మేరకు 22 లక్షల మంది రైతులకు రూ.17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశామని తెలిపారు. రైతులపై ప్రధాని మోడీ వేసిన ప్రశ్నలకు-మిగతా 2లో

ఇక భవిష్యత్ అంతా

# పర్యాటకానిదే

- ప్రముఖ పాత్ర పోషించనున్న సీ ప్లేన్ పర్యాటకం
- విజయవాడలో సీప్లేన్ పర్యాటకం ప్రారంభం
- సీ ప్లేన్‌లో మంత్రులతో కలసి శ్రీశైలం చేరిక
- టిటిడి తరహాలో శ్రీశైలం అభివృద్ధికి ప్రకటన
- ఏపి సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి

**విజయవాడ/శ్రీశైలం,నవంబర్9(తెలంగాణ నేత్రం):** భవిష్యత్ అంతా పర్యాటకానిదేనని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. భవిష్యత్‌లో ఏ ఇజం ఉండదు.. టూరిజం ఒక్కటే ఉంటుందని పేర్కొన్నారు. దేశంలో తొలిసారి పర్యాటకంగా 'సీ ప్లేన్' వినియోగం ఏపీ నుంచి ఆరంభం కానుంది. సీప్లేన్




పర్యాటకాన్ని చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. విజయవాడలోని పున్నమిఘాట్ నుంచి శ్రీశైలం వరకు సీఎం చంద్రబాబు, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, పలువురు కేంద్ర, రాష్ట్రప్రభుత్వ అధికారులు ఇందులో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. సాంకేతికత చాలా వేగంగా పెరుగుతోందని. దానిని పూర్తిగా వినియోగించుకోవాలి. ఐటీ అంటే ఆనాడు ఎగతాళి చేశారు. ఇప్పుడు ప్రపంచంలో ఎక్కడ చూసినా మనవాళ్లే ఉన్నారు. అనునిత్యం కొత్త ఆలోచనలు చేయాలి. రాబోయే రోజుల్లో విమానాశ్రయాలే కాకుండా సీప్లేన్ ద్వారా -మిగతా 2లో

# కుల గణనపై మీ వైఖరేంటి

- మీరు దేశంలో దీనిని చేపడతారా లేదా
- ఎంపి లక్ష్మణ్‌కు మంత్రి పొన్నం సవాల్


**హైదరాబాద్,నవంబర్9(తెలంగాణ నేత్రం):** కులగణనపై మీ అభిప్రాయం ఏమిటో స్పష్టంగా చెప్పాలని కాంగ్రెస్ పార్టీ బిజెపిని డిమాండ్ చేసింది. బిసిల పట్ల మీ వైఖరేంటో చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. కుల గణనకు బీజేపీ అనుకూలమా కాదా అన్నది ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ డా. లక్ష్మణ్ చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశవ్యాప్తంగా సర్వే చేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెస్తారా లేదా అని నిలదీశారు. తెలంగాణలో కులగణన సర్వేపై లక్ష్మణ్ అభిప్రాయం చెప్పాలని ప్రశ్నించారు. శనివారం గాంధీ భవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల కోసం కులగణన జరుపుతున్నామని బీజేపీ నేతలు అంటున్నారని అన్నారు. సర్వేను అడ్డుకోవాలని చూస్తే లక్ష్మణ్ ద్రోహిగా మిగిలిపోతారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయాలా వద్దా అని నిలదీశారు. బీజేపీ



ఎన్నికల్లో పూర్తిగా మతం రంగును పూసిందని ఆరోపించారు. లక్ష్మణ్ మీద గౌరవం ఉండేదని, కానీ ఇప్పుడు ఆ గౌరవాన్ని పోగొట్టుకున్నారని అన్నారు. బలహీన వర్గాలను అవమానించే విధంగా లక్ష్మణ్ మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు బీజేపీ వ్యతిరేకమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 'బీజేపీ నేతల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. రాజస్థాన్‌లో రిజర్వేషన్ అమలు చేస్తుంటే హేమంత్ సొరేన్‌ను అరెస్ట్ చేశారు. వీపీ సింగ్ రిజర్వేషన్లు తెస్తే కమండలం పేరు మీద పదవి నుంచి తప్పించారు. బలహీన వర్గాలకు చెందిన మోదీ బీసీల కోసం పదేళ్లలో ఏమైనా చేశారా చెప్పాలి. తెలంగాణలో బీజేపీ బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి బీసీ అధ్యక్షుడిని తీసేశారు. సివిల్ సొసైటీలో అందరి అభిప్రాయం తీసుకుని కులగణన చేస్తున్నాం. కులగణనకు అడ్డం పడటానికి బీజేపీ చాలా ప్రయత్నాలు చేస్తుంది. ప్రభుత్వం ఏ డాక్యుమెంట్ అడగట్లేదు. సమాచారాన్ని ప్రభుత్వం గోప్యంగా ఉంచుతుంది. బీఆర్ఎస్ సర్వే చేపట్టలేకపోయింది. మేము చేస్తున్నాం సహకరించండి. మూసీ పరివాహక ప్రాంత ప్రజల జీవన విధానం మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రక్షాళన చేస్తున్నారు. మీరు చేయలేని ప్రక్షాళన మేము చేస్తున్నాం సహకరించాలి.. వీలయితే సపోర్ట్ చేయాలి' అని మంత్రి పొన్నం ప్రబాకర్ అన్నారు. 'మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్ అన్నట్లు కులగొట్టిన ప్రాంతాలకు వస్తాం. పదేళ్లు అధికారంలో ఉన్న వారు, వారిచ్చిన గ్యారంటీలు ఏమయ్యాయి. ముందుగా చెప్పాలి. కిషన్ రెడ్డి ఏవిధంగా హైదరాబాద్‌కు ఉపయోగపడుతున్నారో టవర్ సర్కిల్ దగ్గర చర్చకు సిద్ధమా అంటే సప్పుడు చేయలేదు. జైలు కట్టినం కేసీఆర్ కుటుంబం అంతా జైలుకే అని బండి సంజయ్ అన్నారు. కేటీఆర్‌ని ఫామ్‌హౌస్ కేసులో ఎందుకు అరెస్ట్ చేయట్లేదని బండి సంజయ్ అంటున్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని మేము అరెస్ట్ చేయం. కేటీఆర్ , కేసీఆర్, హరీష్ రావులను -మిగతా 2లో

# తిరుమలలో వైభవంగా పుష్పయాగం





- పలురకాల పుష్పాలతో స్వామికి అభిషేకం

**తిరుమల,నవంబర్9(తెలంగాణ నేత్రం):** పవిత్ర కార్తికమాసంలో శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని తిరుమల శ్రీవారి ఆలయంలో పుష్పయాగాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. సువాసనలు వెదజల్లే 17 రకాల పుష్పాలు, 6 రకాల పత్రాలతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారికి వేడుకగా పుష్పార్చన నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను పట్టు వస్త్రాభరణాలతో అలంకరించి వేదమంత్రాల నడుమ పుష్ప కైంకర్యం నిర్వహించారు. చామంతి, సంపంగి, నూరు వరహాలు, రోజా, గన్నేరు, మ్లలె, కనకాం బరం, తామర, కలువ, మొగలిరేకులు, మానసంపంగి పుష్పాలు, తులసి, మరువం, దవణం, బిల్వం, పన్నీరు, కదిరిపచ్చ పత్రా లతో స్వామి, అమ్మవార్లను అర్చించారు. వేదపండితులు వేదాలను పఠించారు. పుష్పయాగానికి మొత్తం 9 టన్నుల పుష్పాలు, పత్రాలను దాతలు అందించారు. పుష్పాలకు అధిపతి అయిన దేవుడు పుల్లుడిని ఆవాహన చేసి 20 సార్లు వివిధ రకాల పుష్పాలతో అర్చించారు. ఉత్సవమూ ర్తుల నిలువెత్తు వరకు ఉండేలా పుష్ప నివేదన. పుష్పయాగానికి మొత్తం 9 టన్నుల పుష్పాలు, పత్రాలను దాతలు అందించారు. శ్రీవారి పుష్పయాగాన్ని ఘనంగా నిర్వహించేందుకు దాతల నుంచి పుష్పాలు సేకరించేందుకు కృషి చేసిన టీటీడీ ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీ శ్రీనివాసులును ఆలయ అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ రామకృష్ణలు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి.....

# దళిత బంధుకోసం ధర్నా

విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండించారు. దళితబంధు లబ్ధిదారులకు రెండో విడత ఆర్థిక సాయం చేయాలని అడిగితే ఎమ్మెల్యే అని కూడా చూడకుండా పోలీసులు విచక్షణరహితంగా దాడి చేస్తారా అంటూ మండిపడ్డారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ప్రజా ప్రతినిధులపై కూడా దాడికి తెగబడటమేనా ఇందిరమ్మ రాజ్యమంటే అని నిలదీశారు. ఇచ్చిన హామీలు అమలు చేయటం చేతగాని దద్దమ్మ రేవంత్ సర్కార్ అని... అడిగిన వారిపై దాడులు చేసే సంస్కృతికి తెరలేపిందని విమర్శించారు. ప్రభుత్వ పెద్దల మెప్పు పొందేందుకు పోలీసులు ఓవరాక్షన్ చేస్తే... తాము వచ్చాక తప్పకుండా మిత్తితో చెల్లిస్తామంటూ హెచ్చరించారు. కౌశిక్ రెడ్డి అంటే సీఎం రేవంత్ రెడ్డికి భయం పట్టుకుందన్నారు. ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు నిలదీస్తున్న కౌశిక్ రెడ్డిపై రేవంత్ రెడ్డి కక్ష పెంచుకున్నారని విమర్శించారు. మొన్న ఈ మధ్యనే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే గాంధీతో గుండాగిరి చేయించి కౌశిక్ రెడ్డిపై దాడి చేసే ప్రయత్నం చేశారని ఆరోపించారు. అయినా వెనక్కి తగ్గకుండా ప్రజల కోసం పోరాటం చేస్తున్న కౌశిక్ రెడ్డిపై ఈసారి పోలీసుల ద్వారానే రేవంత్ రెడ్డి దాడి చేయించారన్నారు. ప్రశ్నిస్తే భయపడి దాడులకు పాల్పడే ఇంత పిరికి ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదన్నారు. కౌశిక్ రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని.. ఇలాంటి తాటాకు చప్పుళ్లకు బీఆర్ఎస్ సైనికులెవరు భయపడని స్పష్టం చేశారు. కౌశిక్ రెడ్డిపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా పోలీసులు అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలందరినీ వెంటనే విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## మళ్లీ భారాస అధికారంలోకి

# రావడం ఖాయం

ఎర్రబెల్లి దయాకర్ రావు వెంట పలువురు నేతలు వచ్చి కెసిఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. ఏం కోల్పోయారో ప్రజలకు అర్థమైందని అన్నారు. చాలా గ్యాప్ తరువాత పార్టీ కార్యకర్తలతో మాట్లాడిన గులాబీ దళపతి కేసీఆర్ సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గురించి తనదైన శైలిలో కామెంట్స్ చేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై 11 నెలలు పూర్తయ్యిందని.. ప్రజలు ఏం కోల్పోయారో వారికి అర్థమైందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులను ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తున్నారని గులాబీ బాస్ కేసీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు హైరానా కావాల్సిన అవసరం లేదన్నారు. పార్టీపై ప్రజలు చాలా విశ్వాసంతో ఉన్నారన్నారు. తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని కేసీఆర్ సంపూర్ణ విశ్వాసం వ్యక్తం చేశారు. పాలన అంటే ఒట్టి మాటలతో నడిచేది కాదన్నారు. అధికారంలోకి రాగానే వాణ్ణి లోపల వేయాలి.. వీన్ని లోపల వేయాలని బీఆర్ఎస్ చూడదన్నారు. 'ప్రభుత్వం అంటే అందరినీ కాపాడాలి. సమసమాజ నిర్మాణం చేయాలి. పది మందికి లాభం చేయాలి. ప్రస్తుతం ప్రభుత్వంలో ఉన్నవాళ్లు ఎలా మాట్లాడుతున్నారో.. ఏం చేస్తున్నారో ప్రజలంతా గమనిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై కేసీఆర్ మండిపడ్డారు. అది చేస్తాం.. ఇది చేస్తామని పిచ్చి మాటలు తమకు రావా? అని కేసీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజలు మీకు బాధ్యత ఇచ్చింది సేవ చేయడానికా? లేక మాటలతో కాలయాపన చేయడానికా? అని కాంగ్రెస్ ప్రభుత్వం తీరును తూర్పార బట్టారు. తాము తమ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల కంటే 90 శాతం ఎక్కువే అమలు చేశామని కేసీఆర్ గుర్తు చేశారు. అడగడని పథకాలు కూడా అమలు చేశామన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో వందశాతం బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని కేసీఆర్ ఉద్ఘాటించారు. అక్రమ కేసులు ఎన్ని పెట్టిన భయపడాల్సిన పని లేదని పార్టీ శ్రేణులకు భరోసారి ఇచ్చారు. అరెస్టులకు, కేసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. లీగల్‌గా పోరాడుదామని పార్టీ శ్రేణులకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. అందరూ కష్టపడి పని చేయాలని కార్యకర్తలు, నాయకులకు సూచించారు. నిజానికి తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన తరువాత కేసీఆర్ పూర్తిగా సైలెంట్ అయిపోయారు. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు పరిమితం అయ్యారు. ఆస్పత్రిలో ఆపరేషన్, విశ్రాంతి కారణంగా కొన్ని నెలలు ఆయన ప్రజలకు దూరంగా ఉన్నారు. ఎంపీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ తరపున ప్రచారం నిర్వహించారు. ఆ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌కు ఒక్క సీటు రాకపోవడంతో తీవ్ర నైరాశ్యానికి గురయ్యారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఒక రోజు సమావేశానికి హాజరైన కేసీఆర్.. ఆ తరువాత మళ్లీ జాడ లేకుండా పోయారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన ప్రజా క్షేత్రంలోకి వచ్చింది లేదు. వచ్చి మాట్లాడింది లేదు. కేసీఆర్ తన వ్యవసాయ క్షేత్రంలోనే ఉంటూ.. పార్టీ ముఖ్యనేతలు వచ్చినప్పుడు కలుస్తూ.. వారికి కీలక సూచనలు చేస్తున్నారు. దాదాపు 5 నెలల తరువాత కేసీఆర్ మళ్లీ తన నోరు విప్పి.. పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. కాంగ్రెస్ విధానాలను తప్పుపడుతూ.. తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనంటూ తన పార్టీ క్యాడర్‌లో జోష్ నింపే ప్రయత్నం చేశారు.

## ప్రధాని మోడీ

# అబద్దాల ప్రచారం ఆపాలి

నేను సమాధానం చెప్పాక ఆయన పోస్ట్ డిలీట్ చేశారని అన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. రైతులకు సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం.. సామాజిక న్యాయం కోసం రాష్ట్రంలో కులగణన చేపట్టామని పేర్కొన్నారు. హామీల వివరాలు కావాలంటే ఇవ్వడానికి మేం సిద్ధమని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రకటించారు. దేశంలోనే ఎక్కువ రైతు ఆత్మహత్యలు మహారాష్ట్రలో నమోదు అవుతున్నాయని మహాయుతి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర అంటే శివాజీ మహారాజ్ గుర్తుకు వస్తారని అన్నారు. ఈ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీ కూటమిని గెలిపించాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని మోదీ అన్నారు. మహారాష్ట్ర భాజపా నేతలు తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. ప్రధాని కాంగ్రెస్ గ్యారంటీల అమలుపై అబద్దాలు చెబుతున్నారు. ఆయన అబద్దాలు చెప్పడం మానుకోకపోతే మేం నిజాలు చెబుతూనే ఉంటాం. మహారాష్ట్ర ప్రజలకు 6 గ్యారంటీల అమలుపై నిజాలు చెప్పేందుకు వచ్చా. ఇక్కడ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని మరిచాయి. నల్ల చట్టాలు తెచ్చి అదానీ, అంబానీలకు మేలు చేయాలని మోదీ భావించారు. సామాజిక న్యాయం అందించేందుకు తెలంగాణలో కులగణన చేపట్టాం. దేశ చరిత్రలో మహారాష్ట్రకు ప్రత్యేక స్థానం ఉంది. ఇక్కడికి రావాల్సిన 17 మెగా ప్రాజెక్టులు గుజరాత్‌కు వెళ్లాయి. ఇక్కడి ప్రజలను మోసం చేసిన భాజపాను ఎన్నికల్లో ఓడించాలని సీఎం అన్నారు.

# కుల గణనపై మీ వైఖరేంటి

అరెస్ట్ చేస్తామని మేము అనలేదు. పదేళ్లు అధికారంలో ఉండి ఢిల్లీలో దోస్తీ.. గల్లీలో కుస్తీ పట్టింది మీరు కాదా. రాష్ట్ర ప్రయోజనాల కోసం రాబోయే పార్లమెంట్ సెషన్‌లో ఢిల్లీకి వెళ్లి కొట్లాడతాం. తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములుగా ఉండక పోతే మీరు చరిత్ర హీనులుగా మిగిలిపోతారు' అని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు.

## ఆందోళన కలిగిస్తున్న వరుస అత్యాచార ఘటనలు

**ఒంగోలు, నవంబర్ 9 (తెలంగాణ నేత్రం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వరస అత్యాచార, హత్యాచార ఘటనలు కలకలం రేపుతున్నాయి. గడిచిన రెండు నెలలు వ్యవధిలోనే మహిళలు, చిన్నారులపై పదుల సంఖ్యలో లైంగిక దాడులు జరిగాయి. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోంమంత్రి వంగలపూడి అనిత ఘటనలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆడవారిపై అఘాయిత్యాలకు తెగబడితే ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా కఠిన శిక్షలు విధిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం స్వయంగా ప్రకటన చేశారు. ఈ మేరకు కఠిన చర్యలు సైతం తీసుకుంటున్నారు. అయినప్పటికీ వారానికో ఘటన వెలుగు చూస్తూ ఆందోళనకు గురి చేస్తోంది. అత్యాచారాలకు పాల్పడుతూ కామాంధులు పోలీసులకే సవాల్ విసురుతున్నారు. తాజాగా అలాంటి ఘటనే ఒకటి ప్రకాశం జిల్లా టంగుటూరు మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికపై మూడ్రోజుల క్రితం లైంగిక దాడి జరిగింది. ప్రస్తుతం చిన్నారి ఒంగోలు రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. అయితే బాలిక ఇప్పుడు మాట్లాడలేని పరిస్థితిలో ఉంది. ఘటనపై చిన్నారి తల్లిదండ్రులు స్థానిక పోలీసులను ఆశ్రయించారు. పోలీసుల ఫిర్యాదులో పాఠశాల ఉపాధ్యాయుడిపై చిన్నారి తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేశారు. మరోవైపు బాధిత కుటుంబాన్ని ఒంగోలు రిమ్స్ ఆస్పత్రి వద్దకు చేరుకుని మాజీ మంత్రి ఆదిమూలపు సురేశ్ పరామర్శించారు. ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. లైంగిక దాడి జరిగి మూడ్రోజులు గడిచినా ఇంతవరకూ కేసు నమోదు కాకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసు నమోదు చేసి త్వరగా విచారణ చేపట్టాలని బాధిత కుటుంబీకులు కోరుతున్నారు. తమ కుమార్తెపై అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని వేడుకుంటున్నారు.

# ప్రజలకు మంచినీరు అందించడంలో ఎమ్మెల్యే విఫలం

**- బురదమయంగా కిన్నెరసాని మంచినీరు**

**- పట్టించుకోని ప్రజా ప్రతినిధులు అధికారులు**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(తెలంగాణ నేత్రం):** కొత్తగూడెం మున్సిపల్ పరిధిలో ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించడంలో స్థానిక శాసనసభ్యులు పూర్తిగా విఫలమయ్యారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ విమర్శించారు. శనివారం పట్టణంలోని గుడివాడ రామ్ లక్ష్మణుల బస్తీ 29వ వార్డులో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ తిరిగి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపల్ పరిధిలో గత కొన్ని నెలలుగా కిన్నెరసాని మంచినీరు బురదమయంగా వస్తున్న పాలకులకు పట్టింపు లేదని అధికారులకు సమస్య పరిష్కరించాలనే ఆలోచన చేయకపోవడం చాలా దౌర్భాగ్యం అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని మంచి నీటి పరిష్కరిస్తామని గొప్పలు చెప్పుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు కానీ ప్రజలు త్రాగటానికి వీలులేని విధంగా నెలల తరబడి బురద నీరు సరఫరా అవుతున్న కూడా సమస్యను పరిష్కరించాలనే చిత్తశుద్ధి లేకపోవడం చాలా దౌర్భాగ్యకరమన్నారు. పట్టణంలో సరఫరా అవుతున్న కిన్నెరసాని నీటిని పాలకులు కానీ అధికారులు కానీ ఒక్కరోజైనా తాగుతారా అని ప్రశ్నించారు. జిల్లా అధికారులు తక్షణమే స్పందించి స్వచ్ఛమైన మంచి నీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, తాటిపాముల హరికృష్ణ, నౌతాన్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వేను ప్రారంభించిన కౌన్సిలర్ మునిగడప పద్మ





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (తెలంగాణ నేత్రం):** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో సమగ్ర కుటుంబ కుల గనన ఇంటింటి సర్వేను ఎన్యూమ రేటర్స్ తో కలిసి పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ వరకు ఈ కుల గణన ఇంటింటి సర్వే జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఇంటికి వచ్చిన ఎన్యూమ రేటర్స్ కు వారు అడిగిన సమాచారాన్ని అందించి సహకరించాలని కోరారు. సర్వే విషయంలో ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. ఏ ఒక్క ఇల్లు కూడా వదిలేయకుండా కిరాయికి ఉన్న వారి వివరాలను కూడా సర్వే చేస్తారని తెలిపారు. సర్వే ఎన్యుమరేటర్స్ ఎ ఒక్కఇల్లు వదలకుండా ప్రతి ఇంటిని సర్వే చేయాలని వారికి సూచించారు. సర్వే బ్లాక్స్ సూపర్వైజర్స్ శాంతి కుమార్, బి.వెంకటేశ్వర్లు, ఎన్యూమరేటర్స్ ఎన్.సరోజ, మేడిపల్లి కవిత, శైలజ, హనాజ్ బేగం తదితరులు పాల్గొన్నారు.


## నేడు పాలమూరులో సిఎం రేవంత్ పర్యటన



**హైదరాబాద్, నవంబర్9(తెలంగాణ నేత్రం):** ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేడు ఉదయం మహబూబ్ నగర్‌లో పర్యటించను న్నారు. పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఆయన చేయనున్నారు. అవమ్మాప్రంం కురుమూర్తి స్వామి ఆలయంలో సిఎం రేవంత్ ప్రత్యేక పూజలు చేయనున్నారు. రూ.110 కోట్లతో ఘాట్ రోడ్డు నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. ప్రస్తుతం సిఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో ఉండగా శనివారం రాత్రి హైదరాబాద్‌కు సిఎం తిరిగివచ్చారు.

# సుందిళ్ల రోడ్లపై వెలిగిన లైట్లు..

స్పందన







నేత్రం
09 Nov 2024 - Page 3
సుందిళ్ల రోడ్లపై చీకట్లు..

**గోదావరిఖని, నవంబర్ 9 , (తెలంగాణ నేత్రం) :** గోదావరిఖని నుండి మంథని కి వెళ్లే రహదారి సుందిళ్ల గ్రామం వచ్చేసరికి రెండు కిలోమీటర్ల మేర చీకట్లు కమ్మేసాయి. లైట్ల మెయింటెనెన్స్ సక్కగా లేదు. నిర్వహణ సింగరేణి సంస్థ సక్కగా చూడడం లేదు. ప్రభావిత గ్రామమైన సుందిళ్ల పై సింగరేణి అధికారులు సరిగా పట్టించుకోవడం లేదు అని తెలంగాణ నేత్రం దినపత్రికలో ప్రచురితమైన కథనానికి సింగరేణి యాజమాన్యం స్పందించింది. శనివారం లైట్లను పునరుద్ధరించి సుందిళ్ల రోడ్లపై వెలుగులను నింపింది. సుందిళ్ల గ్రామ శివారులోని రెండు కిలోమీటర్ల మేర లైట్ వెలగడంతో ప్రాంతానికి కొత్త శోభ సంతరించుకుంది. సింగరేణి యాజమాన్యం స్పందించి లైట్లను పునర్దించి ప్రజలకు కార్మికులకు అందుబాటులోకి తేవడంతో అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా కథనానికి స్పందించి సుందిళ్ల రోడ్లపై వెలుగులు నింపినందుకు గ్రామ నాయకులు కూడా సింగరేణి యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పితృస్వామ్యం ఉందని నిందించొద్దు

**బెంగళూరు,నవంబర్9(తెలంగాణ నేత్రం):** పితృస్వామ్యం ఉందని నిందించొద్దని, అలా అయితే ఇందిర ప్రధాని ఎలా అయ్యారని మహిళా సాధికారత, పితృస్వామ్యంపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. పితృస్వామ్యం మహిళ ఎదుగుదలను అడ్డుకుంటే ఇందిరా గాంధీ ఏ విధంగా ప్రధానమంత్రి అయ్యారని ప్రశ్నించారు. బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో సమానత్వం ఉందని స్త్రీ, పురుష వివక్షత లేదన్నారు. మహిళా సాధికారతపై అడిగిన ప్రశ్నపై కేంద్రమంత్రి స్పందిస్తూ.. 'భారత్‌లో మహిళల ఎదుగుదలను పితృస్వామ్యం అడ్డుకుంటే.. మరి ఇందిరాగాంధీ ప్రధాని ఎలా అయ్యారు..? ఇలాంటివి విని మోసపోకండి. మీ కోసం మీరు నిలబడి, తర్కయుక్తంగా మాట్లాడితే. ఏ పితృస్వామ్యం మిమ్మల్ని, మీ ఎదుగుదలను అడ్డుకోలేదు' అని సీతారామన్ పేర్కొన్నారు. అయితే.. మహిళలకు తగిన సౌకర్యాలు కల్పించడం లేదని, దీని కోసం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. భారత్‌లో ఆవిష్కర్తలకు ఉన్న అవకాశాలపై అడిగిన ప్రశ్నకు ఆమె బదులిచ్చారు. 'ప్రధాని మోదీ ఆవిష్కర్తలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించారు. కొత్త ఆవిష్కరణల కోసం కేంద్రం కృషి చేస్తోంది. అది మాత్రమే కాకుండా ఆవిష్కరణలకు తగిన మార్కెట్లను కనుగొనేందుకు కృషి చేస్తోంది' అని తెలిపారు. మొత్తం ప్రభుత్వ కొనుగోళ్లలో 40 శాతం ఎమ్ఎస్ఎమ్ఈల నుంచే వస్తున్నాయని వెల్లడించారు. దీనివల్లే 2 లక్షల స్టార్టప్‌లు పుట్టుకొచ్చాయని.. అందులో 130 యూనికార్న్‌లుగా అవతరించాయని అన్నారు.

# 370 పునరుద్ధరణపై...

**మొదటి పేజీ తరువాయి....** అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డా.అంబేద్కర్‌పై కాంగ్రెస్‌కు ఉన్న నిర్లక్ష్యానికి, ద్వేషానికి ఇది నిదర్శనమని మోదీ అన్నారు. అభివృద్ధి చెందిన దేశాల వరుసలో భారత్‌ను నిలబెట్టడానికి భాజపా, దాని మిత్రపక్షాలు కృషి చేస్తున్నాయని..ఇది దేశ ప్రజలకు తెలుసని అందుకే అన్ని రాష్ట్రాల ప్రజలు భాజపా, ఎన్డీఏ ప్రభుత్వాలకు మద్దతిస్తున్నారని తెలిపారు. హరియాణా ఎన్నికల్లో జరిగిందే మహారాష్ట్రలోనూ పునరావృతం అవుతుందని మోదీ పేర్కొన్నారు. తాము అధికారం లోకి వస్తే మహిళా సాధికారతే లక్ష్యంగా మరిన్ని పథకాలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. 288 శాసనసభ స్థానాలు కలిగిన మహారాష్ట్రలో నవంబరు 20న ఒకేవిడతలో పోలింగ్ జరగనుంది. నవంబరు 23న ఫలితాలను ప్రకటించనున్నారు. ఏ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినా ఆ రాష్ట్రం పార్టీ 'షాహీ పరివార్'కు ఎటిఎంగా మారుతుంటుందని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఆరోపించారు. ఈ నెల 20 నాటి మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి అకోలాలో ఒక ప్రచారం ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఎటిఎం కానివ్వబోమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ అంత ఎక్కువగా అవినీతికి పాల్పడుతున్నప్పుడు అధికారంలో ఉంటే ఆ పార్టీ ఎంత అవినీతిమయంగా ఉంటుందో ఎవరైనా ఊహించుకోవచ్చునని ప్రధాని అన్నారు. 'కాంగ్రెస్ ఎక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేసినా ఆ రాష్ట్రం పార్టీ షాహి పరివార్‌కు ఎటిఎంగా మారిపోతుంది. మహారాష్ట్ర ఎన్నికల కోసం కర్నాటకలోని మద్యం వ్యాపారుల నుంచి రూ. 700 కోట్లు బలవంతంగా వసూలు చేశారు. తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ కూడా ఆ షాహీ పరివార్ ఎటిఎంలుగా మారాయని మోడీ ఆరోపించారు. మహాయుతి మహిళల భద్రత, ఉద్యోగావకాశాలు, లడ్కీ బహిన్ యోజన విస్తరణపై దృష్టి కేంద్రీకరిస్తుండగా, కాంగ్రెస్, శివసేన (యుబిటి), శరద్ పవార్‌కు చెందిన ఎన్‌సిపి (ఎస్‌పి)తో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) 'అవినీతి పత్రం'తో వచ్చిందని ఆయన పేర్కొన్నారు. 'ఎంవిఎ అంటే అవినీతి, టోకెన్ డబ్బు, బదలీ నియామక వ్యాపారం అనేదని మొత్తం దేశానికి తెలుసు' అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్‌ను ప్రధాని మరింతగా తూర్పారపడుతూ, పార్టీ షాహీ పరివార్ ఎన్నడైనా బాబాసాహెబ్ అంబేద్కర్ 'పంచ్‌తీర్థ్'ను సందర్శించారా అని తాను సవాల్ చేస్తున్నానని చెప్పారు. మధ్య ప్రదేశ్‌లోని మ్హోలోని అంబేద్కర్ జన్మస్థలం, యుకెలో ఆయన చదువుకున్నప్పుడు లండన్‌లో ఆయన బస చేసిన ప్రదేశం, నాగ్‌పూర్‌లో ఆయన బౌద్ధమతం స్వీకరించిన దీక్ష భూమి, ఢిల్లీలోని ఆయన 'మహాపరినిర్వాణ్ స్థల్', ముంబయిలోని 'చైత్య భూమి'ని ఉద్దేశించి మోడీ 'పంచ్‌తీర్థ్' పదం ప్రస్తావించారు. 'బాబాసాహెబ్ దళితుడు కనుక, రాజ్యాంగం రూపకల్పన ఘనత ఆయనకు దక్కినందున ఆయనను వారు ద్వేషిస్తారు. బాబాసాహెబ్ నాకు, బిజెపి, నా ప్రభుత్వానికి ఒక స్ఫూర్తిదాత. ఆయన వారసత్వ సంపదకు సంబంధించిన ప్రదేశాలను మా ప్రభుత్వం అభివృద్ధి చేసింది. మా యుపిఐకి భీమ్ యుపిఐ అని నామకరణం చేశాను' అని మోడీ తెలియజేశారు. కులాలు, మతాలను పరస్పరం వైరి వర్గాలుగా మార్చడం, దళితులు, వెనుకబడిన వర్గాలు సమైక్యం కాకుండా నిరోధించడం కాంగ్రెస్ గేమ్ ఎ÷–లాన్ అని, అయితే, 'ఏక్ హై తో సేఫ్ హై' అనే మంత్రాన్ని అనుసరించి హర్యానా ప్రజలు ఆ కుట్రను భగ్నం చేశారని మోడీ అన్నారు. దేశం దుర్బలంగా ఉంటేనే తాను పటిష్ఠం కాగలనని కాంగ్రెస్‌కు తెలుసు అని ఆయన పేర్కొన్నారు. గడచిన రెండు విడతలలో తన ప్రభుత్వం నాలుగు కోట్ల మందిపేద ప్రజలకు ఇళ్లు సమకూర్చగలిగిందని, మరి మూడు కోట్ల ఇళ్లు నిర్మించనున్నదని మోడీ తెలిపారు, తన మూడవ విడతలో మహారాష్ట్రలోని వాధవాన్ రేవుతో సహా అనేక లక్షల కోట్ల రూపాయల ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతోందని, అది పూర్తి అయితే దేశంలోనే అతి పెద్దది అవుతుందని ప్రధాని మోడీ చెప్పారు.

# ఇక భవిష్యత్ అంతా...

రవాణా సౌకర్యం లభిస్తుందని అన్నారు. రాష్ట్రంలో విధ్వంసమైన వ్యవస్థను బాగుచేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాం. ఎంత త్వరగా అనుకున్న ప్రగతిని సాధించాలనేదే ఆలోచిస్తున్నాం. గాడితప్పిన పరిపాలనను సరిచేయడమే నా లక్ష్యం. సీప్లేన్ ప్రయాణం.. వినూత్న అవకాశమిది. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలి. సంపద సృష్టిస్తేనే ఆదాయం పెరుగుతుందని గుర్తు చేశారు. ఏపీలోని రోడ్లను చూసి అవహేళన చేశారు. పోగొట్టిన బ్రాండ్‌ను తిరిగి తీసుకొచ్చే బాధ్యత తీసుకున్నాం. ప్రజలు గెలవాలి.. ఎన్డీయేకు ఓటేయాలని నేను, పవన్, నరేంద్ర మోదీ కోరాం. ఏపీ ప్రజలు గెలిచారు.. మన రాష్ట్రాన్ని నిలబెట్టారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ప్రజలు ఆక్సిజన్ ఇచ్చారని చంద్రబాబు పేర్కొన్నారు.తక్కువ సమయంలోనే అత్యున్నత స్థానానికి ఎదిగిన వ్యక్తి రామ్మోహన్ నాయుడు అని కేంద్ర మంత్రివర్గంలో అత్యంత యువకుడాయన అని కొనియాడారు. తరవాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీశైలం చేరుకున్నారు. సీ ప్లెయిన్‌లో విజయవాడ నుంచి బయలు దేరిన ఆయన 45 నిమిషాల్లో శ్రీశైలం చేరుకున్నారు. పాతాళగంగ నుంచి రోప్‌వే ద్వారా ముఖ్యమంత్రి కొండపైకి చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎంకు అధికారులు, నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీశైలం చేరుకున్న సీఎంకు అర్చకులు, దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని ముఖ్యమంత్రి చంద్రబాబు దర్శించుకున్నారు. సీఎం వెంట కేంద్రమంత్రి రామ్మోహన్నాయుడు, మంత్రులు ఆనం రాంనారాయణ రెడ్డి, బీసీ జనార్దన్ రెడ్డి ఉన్నారు. ఉదయం విజయవాడలో సీ ప్లెయిన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. డెమో ప్రారంభం అనంతరం చంద్రబాబు, రామ్మోహన్ నాయుడు, కందుల దుర్గేష్, బీసీ జనార్దన్ రెడ్డి విజయవాడ పున్నమి ఘాట్ నుంచి శ్రీశైలం బయలుదేరి వెళ్లారు. సీ ప్లెయిన్ ప్రారంభోత్సవ సందర్భంగా వివిధ రంగులతో బాణాసంచా విన్యాసాలు ఆకట్టుకున్నాయి. శ్రీశైల ఆలయం, ఆలయ పరిసర ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నల్లమల అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం మంత్రులు ఆనం రామనారాయణ, కందుల దుర్గేశ్, జనార్దన్‌లతో కూడిన కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం చెప్పారు. ఎంపీలు, ఎమ్మెల్యేల సలహాలు, సూచనలు తీసుకొని ఒక నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. అటవీ, దేవాదాయ శాఖ, జిల్లా కలెక్టర్‌లు చర్చించి ఒక మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తారని చెప్పారు. నివేదిక ప్రకారం తిరుమల తరహాలో శ్రీశైలం అలయాన్ని అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. సున్నిపెంట ప్రాంతాన్ని కూడా నివాస యోగ్యంగా ఉండేలా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. ' అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశం పార్టీకి రెండు కళ్లు. అభివృద్ధి చేస్తే సంపద పెరుగుతుంది. అలా చేస్తే ఆదాయం పెరుగుతుంది. తద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు అవకాశం ఉంటుంది. గత ప్రభుత్వ విధనాల కారణంగా రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉంది. రాష్ట్ర ప్రజలు ఇచ్చిన భరోసా, మాపై పెట్టకున్న నమ్మకంతో ఇప్పుడిప్పుడే వెంటిలేటర్ పైనుంచి బయపడ్డాం. ఈ రోజు కేంద్రంలో మనం అధికారంలో లేకపోయిఉంటే.. పరిస్తితి దారుణంగా ఉండేదన్నారు.

తెలంగాణ నేత్రం

## భక్తుల సౌకర్యార్థం అరుణాచలం యాత్ర

**-డిపో మేనేజర్ నాగభూషణం**



**తెలంగాణ నేత్రం నవంబర్ 9 పెద్దపల్లి :** ఈ నెల 13వ తేదీన భక్తుల సౌకర్యార్థం అరుణాచలం యాత్ర చేపట్టినట్లు జిల్లా కేంద్రంలో డిపో మేనేజర నాగభూషణం తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శనివారం రోజున గోదావరిఖని బస్సు డిపో మేనేజర్ అరుణాచలం యాత్ర పై కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ నాగభూషణం మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన గోదావరిఖని బస్సు డిపో నుండి అరుణాచలం యాత్ర చేపడుతున్నట్టు ఒకరికి 4850 రూపాయలు ఉంటుందని భక్తులు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ద్వార ఈ యాత్ర చేపడుతున్నట్టు మరియు కార్తీక మాసం సందర్భంగా వివిధ యాత్రలు అనగా శబరిమల తిరుపతి పలు పుణ్యక్షేత్రాలకు వెళ్లేందుకు భక్తులకు అతి తక్కువ ధరలతో గోదావరిఖని ఆర్టీసీ డిపో ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అనుభవజ్ఞులైన బస్సు డ్రైవర్లు ఉంటారని వివిధ యాత్రల చేపట్టేవారు ఆర్టీసీ బస్సులను వినియోగించుకోవాలని సూచించారు గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్..

## నాణ్యమైన ధాన్యం కొనుగోలు త్వరగా పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-ప్రతి కుటుంబం వివరాలను పక్కాగా సేకరించాలి**

**-సుల్తానాబాద్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**



**తెలంగాణ నేత్రం నవంబర్ 9 పెద్దపల్లి :** ధాన్యం కొనుగోలు కేంద్రాలకి వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలు రాగానే త్వరగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ మండలంలో విస్తృతంగా పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పరిశీలించారు. సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం, పి. ఏ .సి.ఎస్ . ధాన్యం కొనుగోలు , భూపతిపూర్ గ్రామంలోని ఐకెపి కొనుగోలు కేంద్రం, కాట్నపల్లి గ్రామంలోని ఐకెపి కొనుగోలు కేంద్రం, పి. ఏ .సి.ఎస్ కేంద్రం , ఇంటింటి సర్వే, పెద్దపల్లి పట్టణం ధర్మారం రోడ్డు లోనీ 18 వ వార్డ్ లో ఇంటింటి సర్వే, మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూకొనుగోలు కేంద్రాల వద్ద వచ్చిన ధాన్యాన్ని ప్యాడి క్లీనర్ల ద్వారా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు సన్న రకం ధాన్యం కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు. హమాలీల సమస్య లేకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ పక్కగా చేయాలని, ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించాలని, ఏ ఒక్క కుటుంబం కూడా మిస్ కావడానికి వీల్లేదని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి రోజు 15 కుటుంబాల వివరాలు సేకరించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం పెద్దపల్లిలోని మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ ల్యాబ్, ఓపి విభాగాన్ని తనిఖీ చేశారు. ల్యాబ్ రిపోర్ట్ లు త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆస్పత్రి ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సుల్తానాబాద్ ఏపీఎం శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో మరణించిన కౌసల్య ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించారు

**-దుఃఖంలో కూడా నేత్రదానం చేసి స్ఫూర్తిగా నిలిచిన కుటుంబం**

**- అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు**



**తెలంగాణ నేత్రం నవంబర్ 9 పెద్దపల్లి :** ఓదెల నివాసి కొనిశెట్టి రమేష్ తల్లి కౌసల్య మరణించింది.ఇంట్లో అందరితో కలిమిడిగా ఉంటూ అందరి మన్ననలు పొందారు. అనారోగ్యంతో శనివారం ఆయన మృతి చెందగా తన నేత్రాలను ఇద్దరు అంధులకు దానం చేసి వారికి వెలుగులు ప్రసాదించి.. మరణంలో కూడా అందరికీ స్ఫూర్తిని చాటుకున్నారు కొనిశెట్టి కౌసల్య కమలాపూర్ మండలందేశరాజ్ పల్లె ప్రాంతానికి చెందిన.కౌసల్యశనివారం అనారోగ్యంతోతో మృతి చెందారు. ఆమె నేత్రాలను దానం చేస్తే ఇద్దరికి చూపును ప్రసాధించవచ్చని, మృతుని కుటుంబ సభ్యులకు వారి దగ్గరి మిత్రులు ఆకుల మహేందర్ మరియు సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మేర్గు భీష్మాచారి అవగాన కల్పించారు. దింతో స్పందించిన కుటుంబ సభ్యులు నేత్రదానంకు అంగీకరించగా, భీష్మాచారి ఆధ్వర్యంలో మృతురాలి నేత్రాలను సేకరించిన టెక్నీషియన్ నరేందర్ హైదరాబాద్ లోని ఐ ఇనిస్టూట్ కు తరలించారు. ఇంటి పెద్దను కోల్పోయిన దుఃఖంలో కూడా ఆమెనేత్రాలను దానం చేసిన , కొడుకులు, కోడండ్లు రమేష్.రాజమణి..సురేష్. వాణి.అంజన్న.లావణ్య సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి సీహెచ్. లింగమూర్తి, గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణా రెడ్డి ముఖ్య సలహాదారులు నూక రమేష్, జాతీయ కార్యదర్శి మేర్గు భీష్మాచారి ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు మండల కార్యదర్శి మల్లేశం తదితరులు అభినందించారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.

# ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్**

**- టెలి కాన్ఫరెన్స్లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సమగ్ర సర్వేపై సూచనలు**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(తెలంగాణ నేత్రం):** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై ఉన్నతాధికారులతో శనివారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రారంభమైన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో భాగంగా ప్రతి ఎన్యుమరేటర్ ప్రతి కుటుంబం యొక్క ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చెయ్యాలని ఆదేశించారు. సర్వేలో ప్రజల నుండి వచ్చే సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని ఏదైనా సమస్య ఉంటే వెంటనే పై అధికారులు దృష్టికి తీసుకురావాలని సూచించారు. సేకరించిన సమాచారాన్ని ఎప్పటి కప్పుడు ఆన్లైన్లో ఎటువంటి పొరపాట్లుకి తావు లేకుండానమోదు చేయాలని సూచించారు. సేకరించిన సమాచారాన్ని గోప్యతగా ఉంచాలని అన్నారు. ప్రతి ఎన్యుమరేటర్ సేకరించిన సమాచారం వారికి కేటాయించిన కేంద్రాల వద్ద డేటా ఎంట్రీ ఆపరేటర్ ద్వారా సమాచారాన్ని నిర్దిష్ట సమయంలో ఆన్లైన్ చేయాలని ఆదేశించారు. సూపర్ వైజర్లు మధ్యాహ్నం నుంచి క్షేత్రస్థాయిలో సర్వేను పర్యవేక్షించాలన్నారు. ప్రజల సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ భూమి రుణాలు వ్యవసాయం స్థిరాస్తి రేషన్ సహా పలు అంశాలపై ఎన్యుమరేటర్లు ఖచ్చితమైన వివరాలు సేకరించిందన్నారు. సర్వే సమయంలో ఆధార్ ధరణి పాస్బుక్ పాన్ రేషన్ కార్డు సెల్ఫోన్ నంబర్లు కూడా నమోదు చేయాలన్నారు. ఆయా పత్రాలు దగ్గర పెట్టుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలి అని అన్నారు. ఒక్కో కుటుంబ వివరాల సేకరణకు 10-20 నిమిషాలు పట్టే అవకాశం ఉన్నందున పత్రాలు దగ్గర పెట్టుకుంటే ఎన్యుమరేటర్లు వచ్చినప్పుడు వివరాలు చెప్పడం సులభం అవుతుందని మొత్తం వివరాలు పూర్తయ్యాక తాను చెప్పిన వివరాలన్నీ నిజమేనని ప్రకటిస్తున్నట్లుగా కుటుంబ యజమాని సంతకం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, కలెక్టరేట్ ఏవో రమాదేవి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### గోవును సంరక్షించుకుంటేనే

# దేశం సుభిక్షంగా వర్ధిల్లుతుంది

**-విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి సత్యం**



**తెలంగాణ నేత్రం నవంబర్ 9 పెద్దపల్లి :** గోవులను పాలించే గోప బాలులుగా అవతారమెత్తి మొదటిసారిగా గోవులను పాలించడానికి బయలుదేరిన పరమ పవిత్రమైన రోజునే గోపాష్టమి పండగ జరుగుతుందని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి నాగులమల్యాల సత్యం తెలుపారు. గోప అష్టమిని పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలో గోపూజ చేపట్టారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ, గోపాష్టమి రోజున బృందావనములోని గోవులని అందంగా అలంకరించి, ప్రత్యేక పూజలను నిర్వహించి నైవేద్యంతో సమాజమంతా ఆరాధించినట్టు పురాణాలు తెలియజేస్తున్నాయన్నారు. సాక్షాత్తు ఆ ముక్కంటి పరమేశ్వరునితో అనుబంధం కలిగిన గోపాష్టమినాడు గోమాతను పూజించుకోవడం మనందరి ఆధ్యాత్మిక వాతావరణానికి ప్రతీకయని, ఇలాంటి సంస్కృతితో హిందూసమాజం అదృష్టం చేసుకుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. 1980 ఏడాదిలో గోపాష్టమి రోజున కరపత్రి మహారాజ్ స్వామీజీ గోవులని గోసంతతిని కాపాడాలని గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని రెండుసార్లు ఆమరణ నిరాహారదీక్ష చేశారని గుర్తు చేశారు. గోవులను వధించవద్దని, గోదారిత వ్యవసాయాన్ని నిర్వహించాలని ప్రతి రైతుకుటుంబం గోవు ద్వారా తన యొక్క ఆర్థిక స్వలాభాన్ని పొందవచ్చని అలాంటి గోవుని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. గోపాష్టమి సందర్భంగా ప్రతి హిందువు గోమాతకి పూజలు చేయాలని, గోసంతతిని కాపాడాలని, గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని, గోవును జాతీయ జంతువుగా ప్రకటించేంతవరకు విశ్వహిందూ పరిషత్ పని చేస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రఖండ అధ్యక్షులు బత్తుల విజయ్, ఆసరి రమేష్, మురళీమోహన్, వెంకటేశ్వర్లు, మాతృశక్తి జిల్లా సంయోజక ఠాకూర్ తారాబాయ్, బొమ్మకంటి రవి, తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ తీసుకోండి...ఉపాధి పొందండి

**- స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలి**

**- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్తగూడెం రిజినల్ మేనేజర్ ఎమ్.సత్యనారయణ**

**- నవ లిమిటెడ్లో స్వయం ఉపాధి ప్రభుత్వ పధకాలపై అవగాహన సదస్సు**




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(తెలంగాణ నేత్రం):** నవ లిమిటెడ్ సంస్థాగత సంఘసేవా కార్యక్రమాలలో భాగంగా ఏర్పాటు చేసిన మహిళా సాధికార కేంద్రంలో టైలరింగ్ బ్యూటీషియన్ గార్మెంట్ మేకింగ్ కంప్యూటర్ ఎంబ్రాయిడరీ కోర్సులలో శిక్షణ తీసుకుంటున్న మహిళలకు శనివారం స్వయం ఉపాధి ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్తగూడెం రిజినల్ మేనేజర్ ఎమ్.సత్యనారయణ ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాల గురించి వివరించారు. నవలిమిటెడ్ నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలను ప్రశంశించారు. ముఖ్యంగా మహిళలకు ముద్ర లోన్ల ద్వారా టైలరింగ్ బ్యూటీషియన్ సెంటర్స్ ఏర్పాటుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రుణాలు మంజూరు చేస్తుందని ఈ అవకాశాన్ని వినియోగించుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చేందాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా హెడ్ హెచ్ ఆర్ ఎమ్.శంకరయ్య మాట్లాడుతూ నవ లిమిటెడ్ నిర్వహిస్తున్న ఒకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఉచిత శిక్షణ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లక్ష్మీదేవిపల్లి బ్రాంచ్ మేనేజర్ పవన్, సిల్ బ్రాంచ్ మేనేజర్ రవి ప్రసాద్, చీఫ్ మేనేజర్ శ్రీనివాసరావు, మహిళా సాధికార ప్రతినిధులు అరుణ, అముద, కవిత, స్వరూప మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(తెలంగాణ నేత్రం):** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ సూచనలతో శనివారం పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వనమా నగర్ హమాలి కాలనీలలో పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా అక్కడ ఉన్న ప్రతి ఇంటిని సోదా చేసి ప్రతి ఒక్కరి వివరాలను అడిగి నమోదు చేసుకోవడం జరిగింది. మొత్తం 250 ఇండ్లను సోదా చేయగా సరైన పత్రాలు లేని 54 ద్విచక్ర వాహనాలు 02 ఆటోలను స్వాదీనం చేసుకోవడం జరిగింది. అనుమానిత వ్యక్తుల ఇళ్లల్లో పోలీస్ జాగిలం చేత సోదాలు జరిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాల్వంచ సీఐ వినయ్ కుమార్ మాట్లాడుతూ ఏరియాలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం ఎప్పటికప్పుడు పోలీసులకు అందించి బాధ్యతగా వ్యవహరించాలని గ్రామస్తులకు సూచించారు. తమ తమ ఏరియాల్లో ప్రతి చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేరాల నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలియజేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ టౌన్ ఎస్సైలు సుమన్, జీవన్ కుమార్, పాల్వంచ రూరల్ ఎస్సై సురేష్, ములకలపల్లి ఎస్సై రాజశేఖర్ స్పెషల్ పార్టీ స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు ఇంట్లో చోరీ

### అపహరణకు గురైన సెల్ఫోన్

**హైదరాబాద్,నవంబర్9(తెలంగాణ నేత్రం):** మంత్రి శ్రీధర్ బాబు ఇంట్లో దొంగలు బీభత్సం సృష్టించారు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12లోని మినిస్టర్స్ క్వార్టర్స్లో మంత్రిశ్రీధర్ బాబు ఉంటున్నారు. దీపావళి రోజున సెల్ఫోన్ చోరీకి గురైనట్లు గుర్తించారు. కాగా ఈ సంఘటనపై వెంటనే శ్రీధర్ బాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. చోరీకి గురైన సెల్ఫోన్ వెతికి పెట్టాలని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఈ విషయాన్ని సీరియస్గా తీసుకున్నారు. మంత్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇంటి దగ్గరలో ఉండే సీసీ కెమెరాలను పోలీసులు నిశితంగా పరిశీలిస్తున్నారు. అనుమానితులు ఎవరైనా కనిపిస్తే పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ చోరీ విషయం బయటకు రావడంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. మంత్రికే రక్షణ లేకపోతే తమ పరిస్థితి ఏంటని పోలీసులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అయితే నెల రోజుల క్రితం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట్లో చోరీ జరిగిన విషయం తెలిసిందే. తాజాగా మంత్రి శ్రీధర్ బాబు ఇంట్లో చోరీ జరగడంతో చర్చనీయాంశంగా మారింది.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట్లో చోరీ కలకలం రేపింది. ఇంటి వాచ్మన్ తన స్నేహితుడితో కలసి దొంగతనానికి పాల్పడి పారిపోగా.. పశ్చిమ బెంగాల్లో వారిని పట్టుకున్నారు.

## సమన్యాయం కోసమే సమగ్ర సర్వే: ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి



**ఆర్మూర్, నవంబర్ 9,:(తెలంగాణ నేత్రం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర సర్వే తో రాష్ట్రంలోని ప్రజలందరికీ సమన్యాయం జరుగుతుందని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం ఆర్మూర్ పట్టణ కేంద్రంలో జరుగుతున్న సమగ్ర సర్వేలో ఆయన పాల్గొని స్థానిక ప్రజలకు సమగ్ర సర్వే పై విశ్లేషించారు. ఈ సర్వే తో సమగ్ర కుటుంబ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన మొదలైన వివరాలతో పొందుపరచబడిన సమగ్ర సర్వే బుక్ లెట్ పై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని పదవ వార్డులో అధికారులు సమగ్ర సర్వే నిర్వహించారు. కుటుంబంలోని సభ్యుల వివరాల గురించి అధికారులు అడిగి వివరాలు నమోదు చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మున్సిపల్ చైర్పర్సన్ వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్, ఆర్మూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, వైస్ చైర్మన్ షేక్ మున్ను, మున్సిపల్ కమిషనర్ ఏ రాజు, మున్సిపల్ కౌన్సిలర్లు కొంతం మంజుల మురళి, వనం శేఖర్, భాగ్యలక్ష్మి శివ, మాజీ వైస్ చైర్మన్ లింగ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.కె బబ్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను పరిశీలించిన తహసీల్దార్ ఎండి ముజీబ్, ఎంపీడీవో రాణి



**మద్నూర్ నవంబర్ 09(తెలంగాణ నేత్రం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే మద్నూర్ మండల కేంద్రంలో కొనసాగుతుంది. ఈ సందర్భంగా సర్వే ను మద్నూర్ మండల తహసీల్దార్ ఎం.డి ముజీబ్, ఎంపీడీవో రాణి లు పరిశీలించారు. సర్వే వల్ల వస్తున్న సమస్యలు, ప్రజల స్పందన ను సర్వే అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని వర్గాల ప్రజలు ఈ సర్వే లో పాల్గొనాలని కోరారు. సర్వే వలన రాష్ట్ర ప్రభుత్వం వివిధ వర్గాల ఆర్థిక, సామాజిక అంశాలను అధ్యయనం చేసి ప్రజలకు మేలు చేయాలని సంకల్పించి నందున అందరూ సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే కు సహకరించాలని అన్నారు. ఈ పరిశీలనలో మండల గిర్దవార్ శంకర్, మద్నూర్ గ్రామ పంచాయితీ కార్యదర్శి సందీప్ లు పాల్గొన్నారు.

## పుష్కర ఘాట్కు నిధులు మంజూరు చేయాలి



**గోదావరిఖని నవంబర్ 09 తెలంగాణ నేత్రం:** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామానికి పుష్కర ఘాట్ కు నిధులు మంజూరు చేయాలని తాజా మాజీ సర్పంచ్, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు రామగిరి లావణ్య కోరారు. ఈ మేరకు రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేశారు. స్పందించిన మంత్రి సింగరేణి ఆర్జి 1 జిఎంకు ముస్త్యాల గ్రామానికి పుష్కర ఘాట్ మంజూరు చేయాలని తెలుపడం జరిగిందని ఆమె తెలిపారు. జిఎం సివిల్ డిపార్ట్ మెంట్ కు ముస్త్యాల గ్రామానికి వెళ్ళి పరిశీలించాలని సూచించారు. వారం రోజుల కిందట సివిల్ డిపార్ట్ మెంట్ అధికారులు ముస్త్యాల గ్రామానికి వచ్చి గోదావరి నది ఒడ్డున పరిశీలించారు. సివిల్ డిపార్ట్ మెంట్ వెంబడి తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య వెళ్లి పుష్కర ఘాట్ కోసం గోదావరి నది ఒడ్డున పరిశీలించి కొలతలు తీసుకున్నారు. సివిల్ డిపార్ట్ మెంట్ పుష్కర ఘాట్ అంచనాకు రూ.40 లక్షల ఎస్టిమేషన్ చేయడం జరిగిందని లావణ్య తెలిపారు.

## 11న ఖనిలో నిరసన దీక్ష

### - మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని నవంబర్ 09 తెలంగాణ నేత్రం:** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని చిరు వ్యాపారస్తులను తొలిగించే ముందుగా ప్రత్యామ్నాయాన్ని చూపించిన తరువాతనే తొలగించాలని, ఎన్టీపీసీ, గోదావరిఖనిలో తొలగించిన చిరువ్యాపరస్థులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 11న ఉదయం 10 గంటలకు చౌరస్తాలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిరసన దీక్ష చేపడుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే, రామగుండం నియోజకవర్గం ఇంచార్జ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ తెలిపారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలో గత 5 నెలలుగా అభివృద్ధి పేరిట రోడ్ల విస్తరణ పేరిట చిరు వ్యాపారస్తులను తొలగిస్తున్నారని, వారికి ప్రత్యామ్నాయం చూపించాలని డిమాండ్ చేశారు. నిరసన దీక్షలో పార్టీ ప్రజాప్రతినిధులు, మాజి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు పాల్గొని చిరువ్యాపరస్తులకు అండగా ఉండాలని కోరారు. అందరు హాజరై దీక్షను విజయవంతం చేయాలని కోరారు.

## ఆస్కార్ స్థాయి రాజకీయ నటన కౌశిక్ రెడ్డిది-ప్రణవ్

### - దళిత బంధు రెండవ విడత ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే.

### - రాజకీయ పబ్బం గడుపుకోవడానికే కౌశిక్ డ్రామాలు.



**జమ్మికుంట: నవంబర్ 9( తెలంగాణ నేత్రం):** తన రాజకీయ స్వలాభం కోసం దళితులను అడ్డుపెట్టుకొని కౌశిక్ రెడ్డి డ్రామాలు చేస్తున్నాడని,ఎమ్మెల్యేగా అతను శనివారం ప్రవర్తించిన తీరు రాజకీయాల్లో దిగజారుడుతనానికి నిదర్శనమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ దరఖాస్తు స్వీకరణతో పేరుతో పక్కా పథకం ప్రకారం డ్రామా ఆడాడని,రెండవ విడత దళిత బంధు ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఈ విషయంలో ఎవరికీ ఎలాంటి ఆందోళన అవసరం లేదని అన్నారు.దళిత బంధు రావడానికి ప్రభుత్వ పెద్దలతో ఇప్పటికే అనేకమార్లు సంప్రదింపులు చేశామని,దళితుల జోలికి వస్తే ఊరుకోమని తీవ్రంగా హెచ్చరించారు.భారాసా పార్టీ వారు నడుపుతున్న డ్రామా కంపెనీలో కౌశిక్ రెడ్డికి ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చని,రెండేళ్ల పాటు ఎమ్మెల్సీ,విప్ గా అధికారంలో ఉండి దళిత బంధు ఎందుకు ఇవ్వలేదు అనే ప్రశ్నకు ఇప్పటికి సమాధానం లేదని అన్నారు.ఎమ్మెల్యే పదవిలో ఉన్న వ్యక్తి పోలీస్ అధికారుల పట్ల వ్యవహరించిన తీరు బాధాకరమని అన్నారు.

## సిసి రోడ్లను మంజూరు చేయించిన సునీల్ రెడ్డి



**బాల్కొండ నవంబర్ 9,(తెలంగాణ నేత్రం):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జి సునీల్‌రెడ్డి సావెల్ గ్రామలలో పర్యాటించారు %జజ% రోడ్డు ,మురుగునీటి కలువలను పరిశీలించారు. అనంతరం పలు కాలనీలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు సిసి రోడ్లను వెంటనే మంజూరు చేయించినందుకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి ఎన్ని గ్రామాలను బడుగు అందరికీ ఆశాజ్యోతి గా ఎల్లవేళల ప్రజల సంక్షేమం కోసం పేద ప్రజల గురించి ఆలోచి ఆయన అన్నారు ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉందని నియోజకవర్గంలో ఎప్పుడు అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు లింగన్న, లక్ష్మణ్, మహేష్,తిరుపతి, రఘు,ముస్కు మహిపాల్, సుమన్,యువనాయకులు భూమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## తెల్లవారుజామున ప్రభాత్ ఫేరి...



**మద్నూర్ నవంబర్ 09(తెలంగాణ నేత్రం):** మద్నూర్ నుండి సలబాత్ పూర్ హనుమాన్ ఆలయ వరకు శనివారం కొనసాగింది. కార్తీక మాస ప్రబాత్ పేరి గత నెల రోజుల నుండి మద్నూర్ లో ఉన్న అన్ని ఆలయాల ప్యాదర్శన మంగళ హారతులు చేస్తూ నిత్యం ప్రబాత్ పేరి చేస్తూ వస్తున్నారు అయితే శనివారం నాడు మద్నూర్ నుండి మూడు కిలోమీటర్ల దూరం లో హనుమాన్ ఆలయం వరకు భక్తులు నడుచుకుంటూ భక్తి భజన పాటలు పాడుతూ సాగించారు. హనుమాన్ ఆలయం తో పాటు సరిహద్దు లో శివాలయం లో కూడా హారతులు చేసారు.అనంతరం బాలాజీ మందిర్ ఆలయం లో మంగళహారతులు భక్తి శ్రద్ధలతో చేస్తున్నారు.భక్తీ ని చాటుకుంటుండంటంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ ప్రబాత్ పేరి లో గోవింద్ సెట్,హనుమాన్ శర్మ,కుషాల్, సాయిలు,శంకర్ మహిళ భక్తులు పెద్ద తదితరులు పాల్గొన్నారు

# యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల పూర్వ వైభవం!







### - అభివృద్ధికి సహకరించాలని సీఎంకు వినతి

### - సీఎం దృష్టికి సమస్య పోవడంతో చిగురించిన ఆశలు

### - ఆనందంతో ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(తెలంగాణ నేత్రం):** ఇటు సింగరేణి పరిశ్రమతో పాటుగా అటు పలు రకాల ప్రవేట్ పరిశ్రమలకు కేంద్రంగా నిలిచిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పేరొందిన కాకతీయ యూనివర్సిటీ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల అభివృద్ధికి మంత్రి తుమ్మల పుణ్యమాంటూ మరో ముందడుగు పడింది. ఒకప్పుడు వివిధ రకాల కోర్సులతో పాటుగా అధిక సంఖ్యలో ఉన్న విద్యార్థులతో విరాజిల్లిన కళాశాల గత పాలకుల హాయంలో దశలవారీగా కుంటుపడుతూ వచ్చినట్లుగా ఆరోపణలు విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు చొరవతో కళాశాల దశ దిశ మారబోతున్నట్లుగా ప్రచారం జరగడం గమనార్హం. ఈనెల 6వ తేదీన మంత్రి తుమ్మల నాగేశ్వరావు స్వయంగా సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ఇంజనీరింగ్ కళాశాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరించాలని విజ్ఞప్తి చేయడంతో తమ కళాశాలకు మళ్లీ పూర్వ వైభవం రాబోతున్నట్లుగా ఎంతో ఆనందంగా ఉందని ఇటు కాలేజీ సిబ్బంది అటు విద్యార్థులు సంతోషంలో మునిగి తేలడం గమనార్హం. గతంలో ఎంతోమందిని ఇంజనీర్లుగా తీర్చిదిద్దిన కాకతీయ యూనివర్సిటీ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలకు రానున్న రోజుల్లో మంచి రోజులు వస్తున్నందున దీనికి తోడు మరికొన్ని కొత్త కోర్సులు వచ్చే అవకాశం ఉన్నాయి. కొత్త కోర్సులు ప్రవేశపెట్టడం వల్ల జరిగే ప్రయోజనాల గురించి కూడా మంత్రి తుమ్మల సీఎంకి స్పష్టంగా వివరించడం జరిగింది.

**కాలేజీలో ప్రస్తుత కోర్సులు....**

ఇంజనీరింగ్ కాలేజీలో ప్రస్తుతం బీటెక్ లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్, మైనింగ్ ఇంజనీరింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కోర్సులు కొనసాగుతున్నాయి. వీటికి తోడు కొత్త కోర్సులు సైతం అమలు జరిగితే కళాశాల విద్యార్థులతో మరింత కళకళలాడనున్నది.

**కొత్త కోర్సుల కొరకు తుమ్మల విన్నపం..**

కాకతీయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలను అప్ గ్రేడ్ చేసి కొత్త కోర్సులను ప్రవేశపెట్టాలని మంత్రి తుమ్మల సీఎం విజ్ఞప్తి చేయడం జరిగింది. అప్ గ్రేడ్ జరిగితే యూనివర్సిటీలో యూజి, మాస్టర్స్, పి.హెచ్.డి ప్రోగ్రాంలలో భూగర్భశాస్త్రం, ఎన్విరాన్ మెంటల్ సైన్స్, జియో ఫిజిక్స్, జియో కెమిస్ట్రీ కోర్సులను ప్రవేశ పెట్టనున్నారు. ఈ విధంగా చేసినట్లు అయితే భారతదేశంలోనే మొట్టమొదటి యూనివర్సిటీ అవుతుందని పలువురు పేర్కొనడం గమనార్హం.

**తుమ్మల కృషి అభినందనీయం:కళాశాల ప్రిన్సిపల్**



డాక్టర్ టీ.జగన్మోహన్ రాజు

కాకతీయ యూనివర్సిటీ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల అభివృద్ధికి మంత్రి తుమ్మల నాగేశ్వరావు కృషి అభినందనీయమని ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీ.జగన్మోహన్ రాజు పేర్కొన్నారు. ఎంతో చరిత్ర కలిగిన ఇంజనీరింగ్ కళాశాల అభివృద్ధికి మంత్రి తుమ్మల నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేయడం హర్షనీయమన్నారు. కొత్త కోర్సులు వస్తే కళాశాలకు విద్యార్థులు తాకిడి ఎక్కువగా ఉంటుందని అంతేకాకుండా వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసినట్లు అవుతుందని ప్రిన్సిపాల్ జగన్మోహన్‌రాజు పేర్కొన్నారు.

## ప్రారంభమైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే



**గోదావరిఖని నవంబర్ 09 తెలంగాణ నేత్రం:** రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో శనివారం నుండి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) ప్రారంభమైంది. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి) అరుణ శ్రీ ఐదవ డివిజన్ లో సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సర్వే ను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎన్యూమరేటర్లు కోరిన వివరాలను తెల్పడంతో పాటు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డు, ధరణి పాస్ పుస్తకం, మొబైల్ నెంబర్లు అందుబాటులో ఉంచుకొని సహకరించాలని కోరారు. రామగుండం నగర పాలక సంస్థలోని సుమారు 65 వేల ఇళ్లను 446 ఎన్యూమరేషన్ బ్లాకులుగా విభజించి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్వే జరుగుతున్న తీరును పర్యవేక్షించడానికి 51 మంది సూపర్ వైజర్లను నియమించినట్లు తెలిపారు. ఈ సంధర్భంగా రామగుండం మండల తహశీల్దార్ కుమార స్వామి, రామగుండం నగర పాలక సంస్థ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ రాజలింగు, టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ నవీన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు కళ్ళలో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



**తెలంగాణ నేత్రం నవంబర్ 9 పెద్దపల్లి :** రైతుల కళ్ళలో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేట అందుగులపల్లి బ్రాహ్మణపల్లి రాగినేడు కనగర్థి కాపులపల్లి కాసులపల్లి గోపయ్యపల్లి పాలితం బొంపెల్లి, మేరపల్లి, తుర్కల మద్దికుంట గ్రామాల్లో అలాగే పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి లో శనివారం రోజున ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రారంభించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. ధాన్యంలో ఎలాంటి కటింగ్ లేకుండా కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని రైతులు భరోసాగా ఉండాలని తెలిపారు. దళారుల చేతిలో మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, వాటిని రైతుకు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, ప్రతి గింజ సన్న వడ్లకు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. నిబంధనలు మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు ధాన్యాన్ని ఆరబోయాలని సూచించారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యం ఉంటే వేరువేరుగా ఉంచాలని మిలర్లతో మాట్లాడి సపరేటుగా మద్దతు ధరకు కొనుగోలు చేయించే భాధ్యత నాదేనని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రానున్న యాసంగి సాగుకు అనురాధ కార్తెలో నార్లు పోయాలని, తద్వారా అనుకూల వాతావరణంలో పంట చేతికి వస్తుందని అన్నారు. యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు. 1010, 64, 118 రకాల యాసంగికి అనుకూలమన్నారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజా పాలనలో రైతులకు మేలు చేయడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమాల్లో మార్కెట్ ఛైర్మన్ ఈర్ల స్వరూప మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### ప్రజల ఇండ్లు నీటిలో

## మునుగుతున్నందునే కూల్చివేత



**గోదావరిఖని నవంబర్ 09 తెలంగాణ నేత్రం:** నాలను కబ్జా చేసి నిర్మించిన సిరి ఫంక్షన్ హాల్ మూలంగా 46వ డివిజన్ ప్రజల ఇండ్లు నీటిలో మునుగుతున్నందునే మున్సిపల్ అధికారులు నాలను ఆక్రమించిన నిర్మాణాలను కూల్చడం జరిగిందని ఆ డివిజన్ కార్పొరేటర్ భర్త పాతిపెల్లి ఎల్లయ్య తెలిపారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గట్ల రమేష్ తో కలిసి మాట్లాడుతూ నాలను కబ్జా చేసిన సిరి ఫంక్షన్ హాల్ కు మూడు సార్లు మున్సిపల్ అధికారులు నోటీసులు పంపడం జరిగిందని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా కబ్జాకు గురైన నాలపై సిరి ఫంక్షన్ హాల్ యజమాని పెంట రాజేష్ కు వర్షపు నీటితో నీటమునిగిన ఇళ్ళ ప్రజలు పంచాయితీ నడుస్తూనే ఉందని అన్నారు. పెంట రాజేష్ తన బామ్మర్ది ఎమ్మెల్యేగా ఉన్నాడని దురుసుగా ప్రవర్తించడం మూలంగానే కబ్జాకు గురైన నాలతో పాటు పర్మిషన్ లేని కారణంగా ఫంక్షన్ హాల్ షెడ్డు కూడా కూల్చివేతలకు గురైందని తెలిపారు. తన డివిజన్ ప్రజల కోసం నాలను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావడం కోసం తన పోరాటం అని వెల్లడించారు. కబ్జా కోరులైన పెంట రాజేష్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ లు సింగరేణి స్థలంలో ఉన్న జాగృతి లైబ్రరీని విశ్వం ఫంక్షన్ హాల్ గా ఒకరు, స్కూల్ స్థలాన్ని గణేష్ ఫంక్షన్ హాల్ మరొకరు మార్చుకున్నారని ఆరోపించారు. కోరుకంటి చందర్ ను ఎమ్మెల్యే చేయాలని తన డబ్బులు ఖర్చు పెట్టుకొని, గెలుపును భుజాలపై వేసుకుని పనిచేసి ఎమ్మెల్యేను చేస్తే గెలిచిన తర్వాత తనకు రూ.50 లక్షల పనుల కాంట్రాక్టు బిల్లులు రాకుండా చేశారని, తన డివిజన్ ను ముక్కలుగా చేసి, మహిళా రిజర్వేషన్ చేయడమే కాకుండా తనకు రాజకీయ జీవితం లేకుండా చేయాలని చూసారని ఆరోపించారు. తనకు రు చైర్మన్ ఇస్తామని కేసీఆర్, కేటిఆర్ సభా వేదికగా ప్రకటిస్తే చందర్ వారి కాళ్లపై పడి అది కూడా రాకుండా అడ్డుపడ్డారని ఆవేశంతో ఊగిపోయారు. రామగుండంను ఒక వ్యాపార కేంద్రంగా, మెడికల్ హబ్ గా తీర్చిదిద్దాలని ప్రస్తుత ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేస్తున్న ప్రయత్నాలకు మాజీ ఎమ్మెల్యే అడ్డుపడాలని చూస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలు పట్టను మాజీ ఎమ్మెల్యే తన భావ కళ్ళలో ఆనందం కోసం మాత్రం మున్సిపల్ కార్యాలయంలో ధర్నాకు పూనుకున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తిప్పారపు శ్రీనివాస్, ముస్తఫా, కౌటం సతీష్, ఆడేపు శంకర్, నాయిని ఓదెలు, పాల్గొన్నారు.

### ఎన్టీపీసీ మొగులపహాడ్

# భూ నిర్వాసితులకు దక్కని పరిహారం

### - 42 ఏళ్లుగా ఎదురు చూపులు.. 1200 ఎకరాలకు అసలైన లబ్దిదారులము తామే..

### - మా గ్రామ దోర రాజేశ్వర్రావు మోసం చేశాడు..

### - ఎన్టీపీసీ పరిహారం డబ్బులు ఇప్పించండి.

### - జిల్లా కలెక్టర్కు భూ నిర్వాసితుల ఆవేధన



**గోదావరిఖని నవంబర్ 09 తెలంగాణ నేత్రం:** అంతర్గాం మండలంలోని ఎన్టీపీసీ ప్రభావిత మొగల్పహాడ్ గ్రామానికి చెందిన దాదాపు 75 మంది రైతులు ఎన్టీపీసీ సంస్థ పరిహారంకు అసలైన లబ్దిదారులు తామేనని తమ గోడును వెల్లబుచ్చుకున్న సంఘటన ఆలస్యంగా బయటకు వచ్చింది. ఎన్టీపీసీ నష్టపరిహారం న్యాయంగాతమకే చెందాలని గ్రామ రైతులు ఆవేధన వ్యక్తం చేశారు. శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నిర్వాసితులు తమకు జరిగిన అన్యాయ్యాన్ని పేర్కొన్నారు. 1975 సీలింగ్ చట్టం ద్వారా మొగుల్పహాడ్ గ్రామ సర్వేనెంబర్ 01 నుంచి 59 వరకు ఉన్న 1200 ఎకరాల భూమిని గ్రామానికి చెందిన దాదాపు 75 మంది రైతులకు నాడు సీలింగ్ చట్టం ద్వారా సక్రమించగా నాటి 3 నుంచి 42 ఏళ్లుగా భూమి కబ్జాతో పంటసాగులో ఉంటున్నారు. 1978 నుంచి ఆన్లైన్, పహాణీల్లో తమ పేర్లు, పాస్ బుక్ లు 2018 వరకు ఉన్నాయి. 1982లో ఎన్టీపీసీ యాష్పాండ్ కోసం సంస్థ 600 ఎకరాలను తమ భూములను తీసుకుంది. ఈ క్రమంలో మా ఊరి కర్ణదోర రాజేశ్వర్రావు తమకు నష్టపరిహారం రాకుండా అడ్డుపడుతున్నట్లు ఆరోపించారు. సీలింగ్ చట్టం ద్వారా మొగుల్పహాడ్ గ్రామానికి రాజావెంకట మురళి మనోహర్రావు నుంచి సక్రమించిన ఇట్టీ భూములను గ్రామానికి చెందిన దళిత, బహుజన నిరుపేదలమైన తాము భూమికబ్జాతో పంటసాగు చేసుకుంటూ రెవెన్యూకు రశీదు రుసుం చెల్లించుకుంటూ భూములకు యాజమానులుగా ఉన్న క్రమంలో 1982లో ఎన్టీపీసీ యాష్పాండు నిర్మాణంకు తమ మొగుల్పహాడ్ గ్రామ భూములను తీసుకుంది.ఇండ్లకు మాత్రమే పునరావాసం కల్పించిన ఎన్టీపీసీ భూములకు సంబంధించిన పరిహారం చెల్లించుటకు సర్వేచేసినప్పటికి పరిహారం అందే ఆ క్రమంలో రాజావెంకట మురళి మనోహర్రావు అన్న కొడుకు రాజేశ్వర్రావు ఇట్టీ భూముల పరిహారం ఇప్పిస్తానని నమ్మపలికి తమవద్దనుంచి ఒరిజినల్ పంటపాస్ బుక్లను తీసుకోని అప్పట్లో కొందరి వద్ద డబ్బులు తీసుకోని వారికి దొంగతనంగా పట్టాలు చేయించడంతో ఆన్లైన్లో తమ రైతుల పేర్లు లేవు. ఎన్టీపీసీ పరిహారం రాకుండా ఇట్టీ భూములపై ఎన్టీపీసీ నష్టపరిహారం రాకుండా రాజేశ్వర్రావు తమరు కోర్టు నుంచి నోటీసులు జారీ చేయిచండంతో నష్టపరిహారం ఆగిపోయిందన్నారు. ఎన్టీపీసీ నష్టపరిహారంకు నిజమైన లబ్ధిదారులం తామేనని తమకే నష్టపరిహారం అందజేయాలని బాధిత రైతులు జిల్లా కలెక్టర్ను కోరారు. కాగా తాజాగా ఇప్పుడు సీలింగ్ చట్టం ద్వారా తమకు సక్రమించిన 1200 ఎకరాల్లో 600 ఎకరాలు ఎన్టీపీసీ యాష్పాండు తీసుకోగా, మిగిలిన 600 ఎకరాల కోసం ఎన్టీపీసీ సంస్థ తెలంగాణ ప్రాజెక్టు స్టేజ్ 2 నిర్మాణం కోసం గత నెల సెప్టెంబర్ 5న భూసేకరణ కోసం నోటిఫికేషన్ జారీ చేసింది. భూముల్లో కూడ తాము పంటసాగులో ఉన్నప్పటికి మళ్లీ మా ఊరిదోర రాజేశ్వర్రావు తమకు పరిహారం రాకుండా రెవెన్యూ విభాగంలో కొందరు అధికారులతో కుమ్మక్కై ప్రయత్నాలు చేస్తున్నట్లు భూ నిర్వాసితులు ఆరోపించారు. మొగుల్పహాడ్ భూములపై జిల్లా కలెక్టర్ సమగ్ర సర్వే నిర్వహించి నిజమైన లబ్దిదారులను తేల్చి పరిహారం అందజేయాలని జిల్లా కలెక్టర్ను నిర్వాసితులు వేడుకున్నారు. మొగులహాడు ఎన్టీపీసీ భూ నిర్వాసితులు ముక్కెర మల్లయ్య, చల్ల మల్లారెడ్డి, రవీందర్, నామాల మల్లేశ్, చిలుక శ్రీనివాస్, నామాల రాజయ్య, శ్రీనివాస్, పోరండ్ల చిన్నయ్య, దువ్వాసి నారాయణ, తదితరులు ఉన్నారు.

తెలంగాణ నేత్రం

### గత్తర రాజకీయం చేస్తున్న

# బిఆర్ఎస్, వైకాపా!

సంపాదకీయం

తెలంగాణలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్‌కు ఇప్పుడు పార్లమెంట్‌లోనూ ప్రాతినిధ్యం లేదు. అలాగే అసెంబ్లీలో విపక్షంగా తగినంత బలంగా ఉన్నా..నిమర్శనాత్మక వైఖరి మాత్రం అవలంబించడం లేదు. ఎపిలో అసెంబ్లీకి ఎన్నికైన వైకాపా నేతలు జగన్ సహా, ఆయన ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలకు రాబోమని భీష్మించారు. ఎపిలో 11నుంచి అసెంబ్లీ సమావేశాలు జరుగనుండగా, విపక్ష హోదా లేదు కనుక అసెంబ్లీకి రానని జగన్ ప్రకటించారు. ఇంతకన్న దౌర్భాగ్యం మరోటి ఉండదు. ఆయనది వితండవాదం తప్ప మరోటి కాదు. అధికారం లేకపోతే ప్రజాసమస్యలపై పోరాటం చేయలేమని వారు చెప్పకనే చెప్పారు. తెలంగాణలో కూడా కెసిఆర్ అసెంబ్లీకి రావడం లేదు. వీరికి అధికారం, అక్రమ సంపాదనలే ముఖ్యమని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇకపోతే విపక్షమంటే అధికార పక్షాన్ని విమర్శించడం మాత్రమే అన్న సూత్రం మీద ఎపిలో వైకాపా, తెలంగాణలో బిఆర్ఎస్ నడుచుకుంటున్నాయి. ఏ పనైనా చేయని ..అందులో విమర్శలు చేయడం, గుడ్డుమీద వెంట్రుకలు ఏరడం నేర్చుకున్నాయి. ఇంతటి బాధ్యతా రాహిత్య విపక్షాలను చూసివుండం. అధికారంలో ఉంటే ప్రజలతో సంబంధం లేకుడా ఈ రెండు పార్టీలు పాలన చేశాయి. ప్రజలను దగ్గరకు రాకుండా కంచెలు వేసుకున్నాయి. ఇనుప గడీలను కట్టుకున్నాయి. అధికారాన్ని అడ్డం పెట్టుకుని అందినకాడికి దోచుకున్నాయి. రాష్ట్రలను అప్పుల కుప్పగా చేశాయి. ఇప్పుడు అధికారం పోవడంతో ఈ రెండు పార్టీల నేతలు గగ్గోలు పెడుతున్నాయి. ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే తమదే అధికారం అని తొడలు చరుస్తున్నాయి. వీరి కోసం ఇప్పుడు ఎన్నికలు పెట్టాలేమో. ఎన్నికల సంఘం కూడా వీరి గురించి ఆలోచిస్తే మంచిది. నిజానికి పార్లమెంట్ ఎన్నికల ముందు తెలంగాణలో బిఆర్ఎస్‌కు ఒక్కసీటు కూడా రాదని సర్వేలన్నీ తెలిపాయి. అనుకున్నట్టుగానే ఒక్కటంటే ఒక్క ఎంపి సీటు దక్కలేదు. అయినా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు. చేసిన అప్పుల గురించి మాట్లాడరు. తప్పుల గురించి మాట్లాడరు. జాతీయ పార్టీగా ప్రకటించుకున్నా..కనీసం ఓ నాలుగైదు ఎంపి సీట్లు గెలిచివుంటే పార్టీ మనుగడ సాధ్యం అయ్యేది కానీ అలా జరగేలదు. బిఆర్ఎస్ పార్టీలో నిరంకుశ విధానాలు తట్టుకోలేకపోతున్నామని అనేకులు ఇప్పటికే ప్రకటించారు. అందుకేనేమో ఇప్పటికే అనేకమంది బిఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరారు. పలువురు ఎమ్మెల్యేలు జారుకున్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్ఎస్‌లో మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో బిఆర్ఎస్ మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న ప్రచారం, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేటిఆర్ రంగంలోకి దిగారు. హరీష్ రావు, కెటిఆర్ ఇద్దరూ రోజూ అధికార కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలు చేస్తూ..ప్రజల్లో ఉండడానికి పనిచేస్తున్నారు. రైతుల పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని చెప్పేందుకు నానా తంటాలు పడుతున్నారు. రైతులను పరామర్శించే కార్యక్రమాలు చేశారు. బీఆర్ఎస్ పార్టీతోనే రైతులకు లాభం జరుగుతుందని చెప్పే ప్రయత్నం చేసినా ఫలితం కానరావడం లేదు. అందుకే కాంగ్రెస్ పార్టీ మనుగడ కష్టమని విమర్శలు చేస్తోంది. మాతో 20మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని బీరాలు పలుకుతుంది. తనముందున్న అన్ని అస్త్రాలను ఉపయోగించాలని చూస్తున్నారు. అయితే ఇప్పటికిప్పుడు బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. రేవంత్ ప్రభుత్వం కూలుతుందని, అధికారులు జాగ్రత్త అని కెటిఆర్ హెచ్చరిస్తున్నారు. ఎపిలో కూడా జగన్ సరిగ్గా ఇలాంటి హెచ్చరికలే చేస్తున్నారు. ఇరువురి ఎజెండా ఒక్కటే కావడంతో ఒకే రకమైన లెక్కలతో ముందుకు పోతున్నారు. దీనికితోడు సిఎం రేవంత్‌రెడ్డి తీరుపై సానుకూల దృక్పథం రోజురోజుకూ బలపడుతోంది. అన్నింటికి మించి దొరల పానలకు దూరంగా ఉన్నామన్న భరోసా ప్రజల్లో వచ్చింది. అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కు చెక్ పెట్టిన కాంగ్రెస్ ..మళ్లీ కోలుకోకుండా ఉండేందుకు ప్రజల్లోకి వెళ్లి అనేక కార్యక్రమాలు చేస్తోంది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ మరింతగా దిగజారింది. ఆ పార్టీ మరో నాలుగేళ్లు ఓపిక పట్టేందుకు సిద్దంగా లేదు. ఎపిలో జగన్ కూడా అధికారం మరిగిన కారణంగా అధికారం లేకుండా ఉండలేక పోతున్నారు. అవినీతిలో కూరుకుపోయిన గులాబీ నేతలను మానసికంగా కృంగదీసేలా మంత్రులు తమ వ్యాఖ్యలు ముమ్మరం చేస్తున్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందా.. ఊడుతుందా అంటూ... పొలిటికల్ మైండ్ గేమ్‌తో అధికార కాంగ్రెస్‌ను డిఫెన్స్‌లోకి నెట్టేందుకు బిఆర్ఎస్ నేతలు కామెంట్స్ చేస్తున్నారు. ఉద్యమం నాటి కెసిఆర్‌ను చూస్తారని కెటిఆర్ అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉండదని, ఆ పార్టలో గందరగోళం ఏర్పడుతుందని అంటున్నారు. రాష్ట్రంలో గందర గోళ రాజకీయాలు ఉంటాయని చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలే సూచనలు ఉన్నట్లు చెపుతున్నారు. 104 మంది ఎమ్మెల్యేలు ఉంటేనే బీజేపీ తన ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేసిందని, 64 స్థానాలున్న కాంగ్రెస్ ను కూల్చడం పెద్ద కష్టం కాదని కేసీఆర్ సూత్రీకరిస్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు లాంటి నేతలు కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని, రేవంత్ రెడ్డి బీజేపీలో చేరడం ఖాయమని ప్రచారం చేస్తున్నారు. ఇదంతా చూస్తుంటే పార్టీ క్యాడర్ ను , లీడర్లను కాపాడుకోవడం అనే వ్యూహంతోనే బీఆర్ఎస్ నేతలు ఈ మైండ్ గేమ్ కు సిద్ధమయినట్లు తెలుస్తోంది.

# అభివృద్ధి పేరుతో ప్రజావంచన

**-పేదరిక నిర్మూలన పేరుతో ఆత్మవంచన**

**-పదేళ్లలో తీవ్రంగా ఆర్థిక అసమానతలు**



**న్యూఢిల్లీ,నవంబర్9(తెలంగాణ నేత్రం) :** వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతోంది. పడికట్టు పదాలు బాగా అలవాటు చేసుకున్నారు. అభివృద్ధి పేరుతో నయవంచన సాగుతోంది. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని గుర్తించాలి. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉండేదని,కానీ, మేం దాన్ని అమలు చేసి చూపుతున్నాం. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం అన్న పదాలు వినడానికి బాగానే ఉంటాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు. నిజానికి దేశంలో ఎక్కడ ఎలాంటి పంటలు పండుతున్నాయి. వాటికి ఎంత ఖర్చవుతుంది. రైతులు ఏంకోరుకుంటున్నారన్న చర్చ చేయడం లేదు. వ్యవసాయ చట్టాలు ఎత్తేశాక వాటి గురించి చర్చించడం లేదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాథం లోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ద అబద్ధం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించాల్సిన అవసరం ఉంది. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించడం జరిగిందన్న విషయంలో అబద్దాలను అందంగా చెప్పారు. 2014కు ముందు దేశం అనేక సవాళ్లను ఎదుర్కొందన్న ఆర్థిక మంత్రి.. ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయని చెప్పడం మోసం చేయడం తప్ప మరోటి కాదు. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం కూడా బలంగా ఉంది. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకో వచ్చు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలి స్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నా మంటేనే.. ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ది పొందారని గర్వంగా చెప్పుకోవడం సిగ్గుచేటు.. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పకుండా ఉంటే బాగుండేది. అయితే పాలకులు సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్న మాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నా మంటున్నారు. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. ఇల్లు కొనుక్కోగలిగే పరిస్థితులు లేకుండా చేశారు. స్టీల్, సిమెంట ఇతర ఇంటి నిర్మాణ ధరలు విపరీతంగా పెరిగాయి. దీనికితోడు వీటిపై 18శాతం జిఎస్టీ వాయింపు ఉండను ఉంది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 40 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్‌మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ధి అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి. ఇందులో జిఎస్టీ పదినుంచి 12 లక్షలు, రిజస్ట్రేషన్‌కు ఓ పదిపదిహేను లక్షలు కట్టాలంటే ఎంత భారం పడుతుందో ప్రభుత్వాలు ఆలోచించడం లేదు.

# ఏడాదిగా మంత్రివర్గ విస్తరణకు దక్కని అనుమతి

**-అసెంబ్లీ ఎన్నికలతో కాంగ్రెస్ అధిష్టానం బిజీ**

**-మరో నెల వరకు ఆగాల్సిందేమో**

**హైదరాబాద్,నవంబర్9(తెలంగాణ నేత్రం) :** ఏ పని సంకల్పించినా కాంగ్రెస్ ఢిల్లీ యాత్రలు చేయాల్సిందే..అక్కడి నుంచే అనుమతులు పొందాల్సిందే. కొత్తగా చేయడానికి కాంగ్రెస్ ప్రబుత్వాలకు స్వేచ్ఛ అనేది ఉండదు. తెలంగాణలో రేవంత్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తోంది. పలుమార్లు ఢిల్లీ దర్శన్ చేసుకున్నారు. ఒక్క పిసిసి చీఫ్‌ను మా÷-తరం నియమించుకోగలిగారు. అయితే ఇంత వరకూ ఖాళీగా ఉన్న ఆరు మంత్రి పదవుల్ని భర్తీ చేయలేదు. ఇవాళ. .రేపు అని వాయిదాలు పడుతూనే ఉంది. ఇప్పటికి పది సార్లకుపైగా కేబినెట్ విస్తరణకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఇక విస్తరించడమే మిగిలి ఉందని ప్రచారం జరిగింది. కానీ ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తోంది. ఇటీవల దీపావళి తర్వాత కేబినెట్‌ను విస్తరిస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పుడు దీపావళి కూడా ముగిసింది. ఆశావహులంతా తమ ప్రయత్నాలు తాము చేసుకుంటున్నారు. తెలంగాణ మంత్రివర్గంలో ఆరు ఖాళీలు ఉన్నాయి. మంత్రివర్గంలో ఎవరెవర్ని తీసుకోవాలన్న అంశంపై ఇప్పటికే కొన్ని పేర్లను రేవంత్ రెడ్డి హైకమాండ్ కు సమర్పించారు. అయితే ఆశావహులు చాలా ఎక్కువగా ఉండటంతో ఏ నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. గత డిసెంబర్‌లో ప్రభుత్వం ఏర్పడినప్పుడు పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఆరు ఖాళీలను భర్తీ చేయాలని అనుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అనుకున్నన్ని సీట్లు సంపాదించుకోలేక పోయారు. గతం కన్నా ఎక్కువ సీట్లే సాధించుకున్నా ఎనిమిది స్థానాలకే పరిమితమయ్యారు. అదే సమయంలో రేవంత్ రెడ్డి ప్రాధాన్యతను పెంచవద్దని ఆయన చెప్పిన వారికి కాకుండా ఇతరులకు మంత్రి పదవులు ఇవ్వాలని పలువురు సీనియర్ నేతలు హైకమాండ్ కు ఫిర్యాదు చేశారని అందుకే గ్రీన్ సిగ్నల్ రాలేదని చెబుతున్నారు. ప్రస్తుతం పన్నెండు మంది మంత్రులు మాత్రమే ఉన్నారు. ఆరు ఖాళీలు ఉండటం వల్ల ప్రభుత్వ పనితీరుపై ప్రభావం పడుతోంది. హోంశాఖ, విద్యాశాఖ వంటి వాటికి మంత్రులు లేకపో వడంతో వస్తున్న సమస్యలను అధిగమించడానికైనా త్వరగా పదవుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని రేవంత్ కోరుతున్నారు. అయితే వివిద రకాల సమీకరణాలు కలసి రాకపోవడం వల్ల హైకమాండ్ ఇంకా గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. దీపావళి తర్వాత హైకమాండ్‌ను ఒప్పించాలని అనుకుంటున్న రేవంత్.. ఈ మేరకు పండగ అయిపోయిన తర్వాత విస్తరణ ఉంటుందని చెప్పారు. ఇప్పటికే రేవంత్ ఎవరెవరికి పదవులు ఇవ్వాలో ఓ నిర్ణయానికి వచ్చారు. హైకమాండ్ సమీకరణాల్ని చూసుకుని ఓకే చేయడమే మిగిలింది. తెలంగాణ పొరుగున ఉన్న మహారాష్ట్రలో ఎన్నికలు జరుగుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి స్టార్ క్యాంపెయినర్‌గా ఉన్నారు. హైకమాండ్ కూడా మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలతో బిజీగా ఉంటుంది. ఇలాంటి సమయంలో అనుమతి ఇవ్వకపోవచ్చని ఎన్నికలు అయిపోయే వరకూ ఉండాలని సూచించే అవకాశం ఉందని చెబుతున్నారు. అదే జరిగితే .. పాలనకు ఏడాది దాటిపోయిన తర్వాత మాత్రమే అవకాశం లభిస్తుంది. రేవంత్ కు పలుకుబడి తగ్గిపోయిందని అందుకే మంత్రివర్గ విస్తరణకు అనుమతి ఇవ్వడం లేదని విపక్ష నేతలు చేస్తున్న ప్రచారానికి మరింత బలం సమకూరినట్లవుతుంది. అయితే కాంగ్రెస్ ఏ నిర్ణయం తొందరగా తీసుకోదు. తెలంగాణలో కూడా అదే జరుగుతోంది.

# దళిత బంధు నిధులు విడుదల చేసే వరకూ పోరాటం ఆపను

**-నన్ను చంపినా పర్వాలేదు కానీ దళిత బంధు విడుదల చేయండి**

**-అంబేద్కర్ విగ్రహం వద్ద కౌశిక్‌రెడ్డి నిరసన**



**హైదరాబాద్, నవంబర్ 9 (తెలంగాణ నేత్రం) :** నా చేయి విరగొట్టినా పర్వాలేదు.. నన్ను చంపినా హుజురాబాద్ నియోజకవర్గంలోని నా దళితబిడ్డలకు రెండో విడుత దళితబంధు నిధులు విడుదల చేసే వరకు పోరాడుతూనే ఉంటాను అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. హుజురాబాద్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత బంధు రెండో విడుత నిధుల కోసం దళిత సోదరులతో కలిసి పాడి కౌశిక్ రెడ్డి నిరసనకు దిగారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి దాడికి పాల్పడ్డారు. దీంతో కౌశిక్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో చేరిన కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇవాళ నా చేయి విరగ్గొట్టినా పర్వా లేదు.. నన్ను చంపినా పర్వాలేదు.. కానీ నా దళిత బిడ్డలకు మాత్రం దళితబంధు ఇవ్వకపోతే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తెలంగాణలోని దళిత బిడ్డలకు కేసీఆర్ దళితబంధు ఇస్తే.. ఈ రేవంత్ రెడ్డి రూ. 12 లక్షలు ఇస్తానని చెప్పి మోసం చేశాడు. నీవు ఇచ్చిన హామీని అమలు చేయమని అడిగితే ఈ విధంగా దాడులు చేయిస్తావా..? లాఠీఛార్జ్ చేయిస్తావా..? అని రేవంత్ రెడ్డిపై కౌశిక్ రెడ్డి నిప్పులు చెరిగారు. నన్ను హత్య చేసేందుకు కుట్ర చేశారు. పోలీసుల కుట్రలను నా దళిత సోదరులు అడ్డుకున్నారు. హాస్పిటల్‌కు తీసుకెళ్లాలని దళిత సోదరులు పోలీసులతో కొట్లాడిన తర్వాత నన్ను హాస్పిటల్‌కు తీసుకొచ్చారు. దళిత సోదరులే ఇవాళ నా ప్రాణాలను కాపాడారని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు.

**ఆర్థిక సాయం అడిగితే దాడి చేస్తారా? : కేటీఆర్**

దళితులకు దళితబంధు ఆర్థిక సాయం అడిగితే బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై దాడి చేస్తారా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దాడి చేయడమేనా ఇందిరమ్మ రాజ్యం అంటే..? అని ప్రశ్నించారు. ప్రభుత్వ పెద్దల మెప్పు పొందేందుకు పోలీసులు పని చేస్తున్నారు. మా ప్రభుత్వం వచ్చాక తప్పకుండా పోలీసులకు వడ్డీతో సహా చెల్లిస్తాం. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి కక్ష పెంచుకున్నారు. అరికెపూడి గాంధీతో కౌశిక్ రెడ్డిపై దాడి చేసే ప్రయత్నం చేశారు. ప్రజల కోసం పోరాడుతున్న కౌశిక్ రెడ్డిపై సీఎం దాడి చేయించారు. దాడులకు పాల్పడే ఇంత పిరికి ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. తాటాకు చప్పుళ్లకు బీఆర్ఎస్ సైనికులు ఎవరూ భయపడరు. కౌశిక్ రెడ్డిపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

**కౌశిక్‌రెడ్డిపై దాడిని ఖండిస్తున్నాం : హరీశ్‌రావు**

హుజురాబాద్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై జరిగిన పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. దళిత బంధు లబ్ధిదారులకు రెండో విడత ఆర్థిక సహాయం చెల్లించాలని కోరడమే కౌశిక్ రెడ్డి చేసినా తప్పా? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు ప్రజాప్రతినిధి అని కూడా చూడకుండా ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా? ఇది ప్రజా పాలన కాదు.. రేవంత్ మార్కు రాక్షస పాలన.. కాంగ్రెస్ మార్కు నిరంకుశ పాలన.. ఇందిరమ్మ ఎమర్జెన్సీ నాటి నిర్బంధ పాలన అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. అస్వస్థతకు గురై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మా ఎమ్మెల్యే ఆరోగ్యం, భద్రత పట్ల పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే. అరెస్ట్ చేసిన బిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# హిమాచల్ ప్రదేశ్‌లో రాజకీయం

**సిమ్లా,, నవంబర్ 9 (తెలంగాణ నేత్రం) :** హిమాచల్ ప్రదేశ్‌లో ప్రస్తుతం సమోసాలపై రాజకీయం జరుగుతున్నది. సీఎం సుఖ్‌విందర్ సింగ్ సుఖ్ పాల్గొన్న సీఐడీ కార్యక్రమంలో ఆయన కోసం ఉంచిన సమోసాలు మాయమయ్యాయి. అవి ఆయన భద్రతా సిబ్బందికి చేరాయి. దీంతో సీఎం కేవలం టీతో సరిపెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో సమోసాల మాయం గందరగోళంపై సీఐడీ అంతర్గత దర్యాప్తు చేపట్టింది. కాగా, ఆ రాష్ట్రంలో ప్రతిపక్షమైన బీజేపీ ఈ సమోసా వివాదంపై మండిపడింది. సీఎం కోసం ఉంచిన సమోసాలు కాపాడలేని వారు ప్రజలను ఎలా కాపాడతారని విమర్శించింది. ఈ పరిణామాల నేపథ్యంలో మాజీ సీఎం జైరాం ఠాకూర్ శుక్రవారం బీజేపీ నేతలు, కార్యకర్తలకు సమోసా పార్టీ ఇచ్చారు. సీఎం సుఖ్‌విందర్ సుఖ్‌ను ఎగతాళి చేసేందుకు ఈ అల్పాహార విందు ఏర్పాటు చేశారు. బీజేపీ నేతలు సమోసాలను తింటూ వాటిని ఆస్వాదిస్తూ కబుర్లు చెప్పుకున్న వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.



# కలిసొచ్చే పార్టీలతో దోస్తీకి సిద్ధం



**చెన్నై, నవంబర్ 9 (తెలంగాణ నేత్రం) :** రాష్ట్ర అసెంబ్లీకి 2026లో జరుగనున్న ఎన్నికల్లో భావసారూప్యత కలిగిన పార్టీలతో చేతులు కలిపేందుకు తమిళగ వెట్రి కళగం (టీవీకే) సిద్ధమైంది. ఈ మేరకు ఆ పార్టీ అధినేత విజయ్ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అగ్రనటుడిగా రాణిస్తున్న విజయ్ ప్రారంభించిన టీవీకే తొలి మహానాడు ఇటీవల విల్లుపురం జిల్లా విక్రవాండిలో విజయవంతంగా జరిగిన విషయం తెలిసిందే. ఈ మహానాడులో రాష్ట్రంలో అధికారంలో ఉన్న డీఎంకే, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపి లను విజయ్ తీవ్రంగా విమర్శించారు. దానికి ఈ రెండు పార్టీల నేతలు ఖండించారు. ఈ నేపథ్యంలో 2026లో రాష్ట్ర అసెంబ్లీకి జరుగబోయే ఎన్నికలకు అధికార డీఎంకే, ప్రతిపక్ష అన్నాడీఎంకే సహా అన్ని పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఎన్నికలకు 15 నెలల గడువున్నప్పటికీ, కూటమిపై దృష్టి సారించిన పార్టీలు ప్రజాదరణ పొందిన పార్టీలతో పొత్తు కుదుర్చుకొనే ప్రయత్నాల్లో దిగాయి. పార్టీ తొలి మహానాడులో ప్రసంగించిన విజయ్.. అసెంబ్లీ ఎన్నికల్లో తమ నాయకత్వాన్ని అంగీకరించే పార్టీలతో దోస్తీ కడతానని వెల్లడించిన విషయం తెలిసిందే. అంతేకాకుండా అధికారంలో కూడా మిత్రపక్షాలకు భాగస్వామ్యం కల్పిస్తామని ప్రకటించారు. ఈ ప్రకటనతో విజయ్‌తో పొత్తు కుదుర్చుకొనేందుకు కొన్ని పార్టీలు నిర్ణయం తీసుకున్నప్పటికీ, దీనిపై బహిరంగ ప్రకటన చేయలేదు. ఇదిలా ఉండగా, టీవీకే ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర పార్టీల నాయకత్వం కింద పనిచేసేందుకు ఇష్టపడదని, తమ సిద్ధాంతాలకు కట్టుబడి తమ నాయకత్వాన్ని అంగీకరించే పార్టీలతోనే విజయ్ పొత్తు కుదుర్చుకుంటారని టీవీకే సీనియర్లు చెబుతున్నారు.

# ఆడవారిలాగా ఎడ్చేవారికి ఎవరూ నమ్మరు



**బెంగళూరు, నవంబర్ 9 (తెలంగాణ నేత్రం) :** ఆడవారిలాగా ఏడ్చేవారిని ఎవరు నమ్ముతారని జేడీఎస్ నేత దేవెగౌడ కుటుంబీకులపై కాంగ్రెస్ ఎమ్మెల్యే బాలకృష్ణ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా చెన్నపట్టణ నియోజకవర్గం చక్కెర గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఏడ్చేవారిని ఎవరైనా నమ్ముతారా..? అన్నారు. ఆడవారిలాగా ఏడుస్తారని, ఏడ్చేవారిని లీడర్‌లు అంటారా..? అన్నారు. అభ్యర్థి సీపీ యోగేశ్వర్‌కు సినిమాలలో కళ్లకు ఏదో పెట్టుకుని ఏడుస్తారు కదా... అలా నీవు ప్రయత్నించు అని సూచించానని అందుకు యోగేశ్వర్ తనకు అటువంటి ఏడుపులు రావని చెప్పారన్నారు. ప్రతి ఎన్నికల్లోనూ వారు ఏడ్చారని ప్రస్తుతం అభ్యర్థి నిఖిల్ అదే వరుసలో ముందుకు పోతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేశామని, మేం పురుషులను నమ్ముకోలేదని నోరు జారారు. మేం తల్లులను, ఆడబిడ్డలను నమ్ముకున్నామన్నారు. అంతలోనే సర్దుకుని పురుషులంటే మాకెటువంటి ద్వేషం లేదని, మీరు అసంతృప్తికి లోను కారాదని, మీరు ఓట్లు వేయకపోతే మాకు కష్టమే అన్నారు. అయితే మాకు ఆడబిడ్డల ఆశీర్వాదం ఎక్కువని సర్దిచెప్పారు. ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యాఖ్యలపై జేడీఎస్ నేత దేవెగౌడ తీవ్రంగా స్పందించారు. కొత్వాల్ శిష్యులకు ఎప్పుడైనా కన్నీరు వస్తుందా..? అంటూ మండిపడ్డారు. డీసీఎం డీకే శివకుమార్‌ను ఉద్దేశించి దేవెగౌడ వ్యాఖ్యానించారు. ఇదే విషయమై గురువారం చన్నపట్టణ ప్రచారసభలో సీఎం సిద్దరామయ్య మాట్లాడుతూ దేవెగౌడ మనవడు నిఖిల్‌కు ఏడ్చేది నేర్పించారని, అందుకే ప్రతిసభలోనూ నిఖిల్ ఏడుస్తుంటారని అన్నారు.

## మూడు ఫార్మాట్లకు ముగ్గురు కెప్టెన్లు!?

ఒకప్పటితో పోల్చి చూస్తే ఇప్పుడు క్రికెట్లో ఎన్నో రకాల మార్పులు వచ్చాయి అన్న విషయం తెలిసిందే. క్రికెట్లో అధునాతన టెక్నాలజీని అందుబాటులో రావడంతో ఆ టెక్నాలజీని ఉపయోగించుకుని మరింత ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోగలుగుతున్నారు.అదే సమయంలో ఆటగాళ్ల విషయంలో ఎప్పటికప్పుడు కఠినమైన రూల్స్ కూడా తీసుకురావడం చేస్తూ ఉంటుంది ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ అన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రస్తుతం వరల్డ్ క్రికెట్లో ఒక సరికొత్త ట్రెండ్ కొనసాగుతోంది. ఏకంగా ప్రతి దేశానికి చెందిన క్రికెట్ బోర్డు తమ దేశంలో మూడు ఫార్మాట్లకు ముగ్గురు కెప్టెన్లను నియమిస్తుంది. ఒకప్పటిలా మూడు ఫార్మాట్లకు కలిపి ఒకే కెప్టెన్ ఒకే కోచ్ ఉండడం అస్సలు ఎక్కడ చూడలేకపోతున్నాము. అన్ని దేశాల క్రికెట్ జట్లకు కూడా మూడు ఫార్మాట్లకు ముగ్గురు కెప్టెన్లు ముగ్గురు ప్రత్యేకమైన హెడ్ కోచ్ కూడా ఉండడం జరుగుతూ ఉంది. అయితే టీమిండియా మాత్రం ఇలాంటి ధోరణికి ఇప్పుడిప్పుడే అలవాటు పడుతుంది. మొన్నటికి మొన్నటి టి20 ఫార్మాట్ కు సూర్య కుమార్ యాదవ్ ను.. టెస్ట్ వన్డే ఫార్మాట్లకు రోహిత్ శర్మని కెప్టెన్ గా కొనసాగించింది. అయితే మూడు ఫార్మాట్లకు ఒకే హెడ్ కోచ్ ఉండేలా చూసుకుంది. కానీ ఇప్పుడు బీసీసీఐ



ఈ విషయంలో సంచలన నిర్ణయం తీసుకుంది అన్నది తెలుస్తుంది. వేర్వేరు ఫార్మాట్లకు వేర్వేరు హెడ్ కోచ్లను నియమించాలని బిసిసిఐ ఆలోచనలు ఉందట. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కూడా భారత్ ఓడి పోతే టెస్టులకు టి20 లకు వన్డేలకు వేరువేరుగా హెడ్ కోచ్లను నియమించాలని భావిస్తున్నట్లు ఒకటాక్ ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో చక్కర్లు కొడుతుంది. కాగా భారత క్రికెట్ చరిత్రలో ఇప్పటి వరకు వైట్ బాల్ రెడ్ బాల్ జట్లకు బీసీసీఐ వేరువేరు ప్రత్యేకమైన హెడ్ కోచ్ లను ఎన్నడూ నియమించలేదు అని చెప్పాలి. మరి ఇప్పుడు ఏం జరగబోతుందో చూడాలి.

## రెండో టీ20లో తుదిజట్టులో మార్పులు

దక్షిణాఫ్రికాతో జరుగుతున్న నాలుగు టీ20ల సిరీస్‌ను భారత్ ఘనంగా బోణీ కొట్టింది. డర్బన్ వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన తొలి టీ20లో టీమిండియా 61 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆల్‌రౌండ్ షోతో సత్తాచాటి సఫారీలను చిత్తు చేసింది. అదే జోరులో సెయింట్ జార్జ్ పార్క్ వేదికగా ఆదివారం జరగనున్న రెండో టీ20లోనూ గెలవాలని టీమిండియా పట్టుదలతో సిద్ధమవుతోంది. మరోవైపు రేపటి మ్యాచ్‌లో గెలిచి భారత్ ఆధిక్యాన్ని 1-1తో సమం చేయాలని సౌతాఫ్రికా ఉవ్విళ్లూరుతోంది. భారత కాలమాన ప్రకారం ఆదివారం రాత్రి 7.30 గంటలకు మ్యాచ్ ఆరంభం కానుంది. అయితే రెండో టీ20లో తుదిజట్టులో మార్పులు చేయాలని కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, కోచ్ వీవీఎస్ లక్ష్మణ్ భావిస్తున్నారు. విన్నింగ్ కాంబినేషన్ మార్చడానికి ఇష్టం లేకపోయినా యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలని చూస్తున్నారు. ఈ క్రమంలో కేకేఆర్ రిటైన్డ్ ప్లేయర్, ఆల్‌రౌండర్ రమన్‌దీప్ సింగ్



అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేయనున్నాడు. స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ స్థానంలో అతను జట్టులోకి రానున్నాడు. తొలి టీ20లో భారత్ 202 పరుగులు భారీ స్కోరు చేసినప్పటికీ చివరి 6 ఓవర్లలో40 పరుగులే చేసింది. పేస్‌తో పాటు హార్డ్ హిట్టర్ రమన్‌దీప్ జట్టులో ఉంటే భారత్ మరింత భారీ స్కోరు చేయగలదని టీమిండియా మేనేజ్మెంట్ భావిస్తోంది. అంతేగాక తొలి టీ20లో అక్షర్ పటేల్‌ను బౌలింగ్ పరంగా సూర్య ఎక్కువగా ఉపయోగించలేదు. ఒక్క ఓవర్ మాత్రమే బౌలింగ్ ఇచ్చాడు. వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్‌తో స్పిన్ బౌలింగ్ బలంగా ఉండటంతో రమన్‌దీప్‌కు అవకాశం ఇవ్వాలని చూస్తున్నారు. రమన్‌దీప్ బ్యాటింగ్, బౌలింగ్‌తో పాటు అద్భుతమైన ఫీల్డర్. కాగా, భారత్ - దక్షిణాఫ్రికా ఇప్పటివరకు 28 మ్యాచ్‌లు ఆడగా టీమిండియా 16 మ్యాచ్‌ల్లో, సఫారీలు 11 పోరుల్లో గెలిచాయి. అయితే సెయింట్ జార్జ్ పార్క్ వేదికగా జరిగిన చివరి మ్యాచ్‌లో భారత్‌పై దక్షిణాఫ్రికాదే పైచేయి. సౌతాఫ్రికాతో తొలి టీ20కి భారత తుది జట్టు (అంచనా)

అభిషేక్ శర్మ, సంజు శాంసన్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, రింకూ సింగ్, హార్దిక్ పాండ్య, రమన్‌దీప్ సింగ్, రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి, అర్షదీప్ సింగ్, అవేశ్ ఖాన్.

భారత జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్, రింకూ సింగ్, తిలక్ వర్మ, జితేశ్ శర్మ, హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్, రమన్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, అర్షదీప్ సింగ్, విజయ్‌కుమార్ వైశాక్, అవేశ్ ఖాన్, యశ్ దయాల్.

### ఆస్ట్రేలియా చేతిలో
## భారత్‌కు మరో ఓటమి!

ఆస్ట్రేలియా పర్యటనను భారత్-ఏ జట్టు పేలవంగా ముగించింది. మెల్‌బోర్న్ వేదికగా జరిగిన రెండో అనధికారిక టెస్టులోనూ ఓటమిపాలైంది. ఆరు వికెట్ల తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది. 168 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా నాలుగు వికెట్లు కోల్పోయి 47.5 ఓవర్లలో ఛేదించింది. సామ్ కొనస్టాస్ (73 నాటౌట్‌బీ 128 బంతుల్లో, 7 ఫోర్లు, 1 సిక్సర్), వెబ్‌స్టర్ (46 నాటౌట్‌బీ 66 బంతుల్లో, 6 ఫోర్లు) సత్తాచాటారు. భారత బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ రెండు వికెట్లు, ముకేశ్ కుమార్, తనుష్ కొటియన్ తలో వికెట్ తీశారు. అయితే ఛేదనలో ఆస్ట్రేలియా తొలి ఓవర్‌లోనే రెండు వికెట్లు కోల్పోయింది. మార్కస్ హారిస్, కామెరూన్ బెన్‌క్రాఫ్ట్‌లను ప్రసిధ్ కృష్ణ గోల్డెన్ డకౌట్ చేశాడు. కొద్దిసేపటికి ముకేశ్, తనుష్ కూడా వికెట్లు పడగొట్టడంతో ఆసీస్ 73 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది. అయితే ఈ దశలో బ్యాటింగ్‌కు వచ్చిన వెబ్‌స్టర్‌తో కలిసి సామ్ ఇన్నింగ్స్ చక్కదిద్దారు. వీరిద్దరు సాధికారికంగా ఆడుతూ ఆసీస్‌ను విజయతీరాలకు చేర్చారు. అంతకుముందు 73/5 ఇవాళ ఆటను ఆరంభించిన భారత్-ఏ జట్టు 77.5 ఓవర్లలో 229 పరుగులు చేసింది. ధ్రువ్ జురెల్ (68బీ 122 బంతుల్లో, 5 ఫోర్లు) మరోసారి జట్టును ఆదుకున్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో అర్ధశతకంతో సత్తాచాటాడు. తనుష్ కొటియన్ (44బీ 84 బంతుల్లో, 4 ఫోర్లు, 1 సిక్సర్), ప్రసిధ్ కృష్ణ (29బీ 43 బంతుల్లో, 5 ఫోర్లు) కీలక పరుగులు చేశారు. కాగా, భారత్-ఏ తొలి ఇన్నింగ్స్‌లో 161 పరుగులకే కుప్పకూలింది. వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ (80) పోరాడాడు. నీజర్ నాలుగు వికెట్లు, వెబ్‌స్టర్ మూడు వికెట్లు తీశారు. ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్‌లో 223 పరుగులు చేసింది. ప్రసిధ్ కృష్ణ నాలుగు వికెట్లు, ముకేశ్ కుమార్, ఖలీల్ అహ్మద్ రెండు వికెట్లతో పడగొట్టారు. మార్కస్ హారిస్ (70) టాప్ స్కోరర్.

## శ్రీలంకతో టీ20 సిరీస్‌కు అభిషేక్‌కు దక్కని చోటు

ఐపీఎల్-2024లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున విధ్వంసానికి కేరాఫ్ అడ్రస్‌గా మారాడు అభిషేక్ శర్మ. యువరాజ్ సింగ్ ప్రియ శిష్యుడిగా అంచనాలకు మించి రాణించాడు. ఎస్ఆర్‌హెచ్ ఫైనల్స్‌కు చేర్చడంలో కీలకపాత్ర పోషించాడు. మగధీర సినిమాలో హీరో ఎలివేషన్‌లా.. 30 బంతులకు మించి ఆడకుండా ప్రత్యర్థి పతానాన్ని శాసించాడు. అదే జోరులో టీమిండియాలో చోటు సంపాదించాడు. జింబాబ్వే పర్యటనకు ఎంపికయ్యాడు. అయితే అరంగేట్రంలో డకౌటయ్యాడు. కానీ తర్వాతి మ్యాచ్‌లో సెంచరీతో కదం తొక్కాడు. కానీ ఆ తర్వాత అభిషేక్ రాణించలేకపోతున్నాడు. అనంతరం ఆరు మ్యాచ్‌ల్లో అతడు సాధించిన అత్యధిక స్కోరు 16 మాత్రమే. రెండు సార్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాడు. అయితే టీమిండియా కోచ్‌గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు అందుకున్న అనంతరం



అభిషేక్‌కు శ్రీలంకతో టీ20 సిరీస్‌కు చోటు దక్కలేదు. అయితే వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు భారత్ గురిపెట్టడంతో యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్ రెడ్ బాల్ క్రికెట్‌కు పరిమితమయ్యారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్ సిరీస్‌కు చోటు దక్కించుకున్నాడు. కానీ అదే తడబాటు. మూడు మ్యాచ్‌ల్లో దాదాపు 12 సగటుతో 35 పరుగులే చేశాడు. దక్షిణాఫ్రికా పర్యటనలో అయినా తిరిగి గాడినపడతానుకుంటే మళ్లీ పేలవమైన ప్రదర్శన చేశాడు. ఏడు పరుగులకు పెవిలియన్ బాట పట్టాడు. టీ20 వరల్డ్ కప్ -2024 అనంతరం రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. దీంతో దశాబ్ద కాలం తర్వాత భారత జట్టులో ఓపెనర్ స్థానం ఖాళీ అయ్యింది. ఈ స్థానంలో 24 ఏళ్ల అభిషేక్ శర్మ కుదురుకుంటే భారత క్రికెట్ భవిష్యత్‌కు కూడా ఢోకా ఉండదని సెలక్టర్లు, బీసీసీఐ భావించి వరుస అవకాశాలు ఇస్తున్నారు. కానీ అభిషేక్ చేజేతులా సువర్ణ అవకాశాల్ని నేలపాలు చేసుకుంటున్నాడు. ఓ ఓపెనింగ్ స్థానానికి యశస్వీ జైస్వాల్ దాదాపుగా ఖరారయ్యాడు. ఇక మిగిలిన ఒక స్థానానికి పోటీ గట్టిగానే ఉంది. శుభ్‌మన్ గిల్, సంజు శాంసన్, రుతురాజ్ గైక్వాడ్ ప్రధానంగా రేసులో ఉన్నారు. అయితే గైక్వాడ్‌కు అవకాశాలు దక్కట్లేదు. గిల్ టెస్టులతో బిజీగా ఉన్నాడు. ఈ దశలో మంచి ఇన్నింగ్స్‌లతో అభిషేక్ ఓపెనర్ స్థానాన్ని సుస్థిరం చేసుకోవచ్చు. కానీ పేలవమైన ఆట ఆడుతున్నాడు. మరోవైపు సంజు శాంసన్ వరుస సెంచరీలతో రోహిత్ స్థానానికి వారసుడిగా ప్రకటించకుంటున్నాడు.

### గంభీర్‌పై బీసీసీఐకి
## ఫిర్యాదు చేసిన ప్లేయర్లు!

టీమిండియా కోచ్ గౌతమ్ గంభీర్‌కు మరో సమస్య ఎదురైంది. భారత జట్టులో కొందరు ఆటగాళ్లు గౌతమ్ గంభీర్ అభిప్రాయాలు, వ్యూహాలతో ఏకీభవించట్లేదు. ఈ విషయంపై బీసీసీఐకి ఫిర్యాదు కూడా వెళ్లింది. సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో ఘోరపరాజయానికి గంభీర్‌ను బాధ్యుడిని చేస్తున్న తరుణంలో.. ఈ కొత్త అలజడి అతని కోచ్ పదవికే ఎసరు పెట్టేలా ఉంది. భారత జట్టుకు వైట్ బాల్-రెడ్ బాల్‌కు వేర్వేరుగా కోచ్‌లను నియమించే యోచనలో బీసీసీఐ ఉంది. 91 ఏళ్ల భారత క్రికెట్ చరిత్రలో స్వదేశంలో మూడు లేదా అంతకంటే ఎక్కువ మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో టీమిండియా వైట్ వాష్‌కు గురైన సంగతి తెలిసిందే. కివీస్‌తో టెస్టు సిరీస్‌ను 0-3తో కోల్పోయి ఈ అపకీర్తి మూటగట్టుకుంది. ఈ ఘోర పరాభవంపై బీసీసీఐ సుదీర్ఘంగా ఆరు గంటల పాటు సమీక్ష నిర్వహించింది. కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ గంభీర్, సెలక్షన్ కమిటీ ఛైర్మన్ అగార్కర్‌ను బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి జై షా ప్రశ్నలు సంధించారు. రెండో టెస్టులో విఫలమైనప్పటికీ మూడో టెస్టులోనూ స్పిన్ పిచ్‌ను ఎందుకు సిద్ధం చేశారు? ఆ మ్యాచ్‌లో బుమ్రాను ఎందుకు తప్పించారు? ఇక ఆస్ట్రేలియా పర్యటనకు ప్రణాళికలు ఏంటి? అని గంభీర్-రోహిత్‌ను బీసీసీఐ ప్రశ్నించింది.

## బిజీగా రష్మిక మందన్న

ఒకప్పుడు అగ్ర కథానాయికలు రెండు, మూడు షిఫ్ట్‌ల్లో పనిచేసేవారు. తమ వల్ల సినిమా షెడ్యూల్స్‌కు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకునేవారు. ఇప్పుడు అలాంటి అంకితభావం ఉన్న నాయికలు చాలా అరుదనే చెప్పాలి. ప్రస్తుతం కన్నడ భామ రష్మిక మందన్న సైతం అదే తరహాలో రెండు షిఫ్ట్‌ల్లో పనిచేస్తూ బిజీగా ఉంది. ఆమె కథానాయికగా నటిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'పుష్ప-2' డిసెంబర్ 5న విడుదలకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. షూటింగ్ చివరి దశకు చేరుకోవడంతో రష్మిక మందన్న ఈ సినిమా విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నది. అదే సమయంలో ఆమె సల్మాన్‌ఖాన్ సరసన నటిస్తున్న 'సికందర్' సినిమా షూటింగ్ సైతం ప్రస్తుతం హైదరాబాద్‌లోనే జరుగుతున్నది. ఈ సినిమాల కోసం రెండు షిఫ్ట్‌ల్లో పనిచేస్తున్నదట రష్మిక మందన్న. 'పుష్ప' చిత్రంలో ఆమె పోషించిన శ్రీవల్లి పాత్రకు యువతరంలో మంచి క్రేజ్ దక్కింది. ఈ నేపథ్యంలో సీక్వెల్‌లో ది బెస్ట్ పర్‌ఫార్మెన్స్ ఇవ్వాలనే తపనతో పనిచేస్తు న్నదట రష్మిక. వర్క్ విషయంలో ఆమె అంకితభావాన్ని చూసిన యూనిట్ సభ్యులు ఫిదా అవుతున్నారట. ప్రస్తుతం రష్మిక మందన్న తెలుగులో కుబేర, రెయిన్‌బో, ది గర్ల్‌ఫ్రెండ్ చిత్రాలతో బిజీగా ఉంది.



## అలాంటి సినిమాలకు దూరంగా ఉంటా : సమంత



టాలీవుడ్ స్టార్ నటి సమంత తాజాగా హిందీ వెబ్‌సిరీస్ 'సిటాడెల్: హనీ బన్నీ'తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సిరీస్ ఈ నెల 7 నుంచి అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ప్రస్తుతం సామ్.. ఈ సిరీస్ ప్రామో షన్స్‌లో పాల్గొంటోంది. ఈ నేపథ్యంలో తాజాగా ఓ కార్య క్రమంలో పాల్గొన్న సమంత.. సినిమాల్లో మహిళల పాత్ర గురించి మాట్లాడారు. మహిళా పాత్రలకు తక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని, మహిళలకు గుర్తింపు వచ్చేలా చేయడం నటిగా తన బాధ్యత అని అన్నారు. ఆడియన్స్‌ను తక్కువ అంచనా వేయకూడదని.. వారు అన్ని విషయాలను గమనిస్తుంటారని సమంత అన్నారు. అందుకే ఏం చేసినా బాధ్యతగా చేయాల్సి ఉంటుందన్నారు. తాను ఓ విషయా నికి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు.. దానికి సం బంధించి పూర్తి బాధ్యత తనపై ఉంటుందన్నారు. అందుకే సినిమాల్లో పాత్రను ఎంచుకునే సమయంలో ఆచితూచి అడుగు వేస్తానని తెలిపారు. ఎన్నో విషయాలు గురించి ఆలోచించి నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. ప్రస్తుత సమాజం లో మహిళలకు న్యాయమైన ప్రాతినిధ్యం ఉండాలని తాను భావిస్తున్నట్లు చెప్పారు. అందుకే సినిమాల్లో రెండు, మూడు సన్నివేశాలకే పరిమితమయ్యే పాత్రలకు తాను దూరంగా ఉంటానని స్పష్టం చేశారు. యాడ్స్ విషయంలోనూ ఆలో చించి నిర్ణయం తీసుకుం టానని సామ్ చెప్పుకొ చ్చారు. ఇక ఇదే కార్యక్ర మంలో 'సిటాడెల్: హనీ బన్నీ'లో తన పాత్ర గురించి కూడా సామ్ మాట్లాడారు. ఈ సిరీస్‌లో నటించడం తనకు సవాల్‌గా అనిపించిందన్నారు. ఇందులో తన పాత్ర హీరోకు సమానమైనదని.. యాక్షన్ సన్నివేశాల్లోనూ హీరోతో సమానంగా చేసినట్లు చెప్పుకొచ్చారు. అయితే, ఇలాంటి అవకాశాలు అరుదుగా వస్తుంటాయన్నారు. అందుకోసం నటీనటులు చాలా మంది ఎదురుచూస్తుంటారని చెప్పారు.

### జైలర్ దర్శకుడితో
## ఎన్టీఆర్ మూవీ..?

దేవరతో హిట్ అందుకున్న అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ ప్రస్తుతం వరుస సినిమాలకు ఒకే చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే వార్ 2 సినిమాలో నటిస్తున్న తారక్ ఈ చిత్రం అనంతరం కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్‌తో మూవీ చేయబోతున్నాడు. ఈ చిత్రం డిసెంబర్‌లో షూటింగ్ ప్రారంభించనుంది. దీని తర్వాత మళ్లీ దేవర పార్ట్ 2 మొదలు పెట్టబోతున్నాడు తారక్. అయితే ఈ సినిమాలు లైన్‌లో ఉండగానే మరో క్రేజీ దర్శకుడితో తారక్ చేతులు కలపబోతున్నట్లు తెలుస్తుంది. హిట్లు లేక సతమవుతున్నా తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్‌కు జైలర్ వంటి బ్లాక్ బస్టర్‌ను అందించిన దర్శకుడు నెల్సన్ దిలిప్‌కుమార్‌తో తారక్ నెక్స్ట్ ప్రాజెక్ట్ చేయబోతున్నట్లు సౌత్ ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తుంది. జైలర్ వంటి సూపర్ హిట్ తర్వాత నెల్సన్ ఏ ప్రాజెక్ట్ పట్టాలెక్కించలేదు. రీసెంట్‌గా ఆయన నిర్మాతగా కవిన్ హీరోగా బ్లడీ బెగ్గర్ అనే సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా అనంతరం జైలర్ 2 సీక్వెల్ తెరకెక్కించేపనిలో ఉన్నాడు నెల్సన్. అయితే ఈ ప్రాజెక్ట్ అనంతరం నెల్సన్ తారక్ కోసం ఒక కథను రెడీ చేసినట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.





## ప్రభాస్‌కు మాత్రమే ఇది సాధ్యం

దేశంలోనే అత్యంత డిమాండ్ ఉన్న సూపర్‌స్టార్లలో ఒకరిగా అవతరించారు ప్రభాస్. 'బాహుబలి' ఫ్రాంచైజీ నుంచి నిన్నమొన్నటి 'కల్కి 2898ఏడీ' వరకూ ఆయన నటించిన ప్రతి సినిమా, వందలకోట్ల వసూళ్లను రాబడుతూ ప్రభాస్ స్టామినాను తెలియజేస్తూనే ఉంది. దేశవ్యాప్తంగా విమర్శలను ఎదుర్కొన్న 'ఆదిపురుష్' సైతం దాదాపు 450కోట్ల వసూళ్లను రాబట్టిందంటే ప్రభాస్ స్టామినా ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఆయన 'బాహుబలి 2' 1800కోట్ల వసూళ్లతో దేశంలోనే అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాల్లో ఒకటిగా నిలిచింది. ఇప్పటికీ ఆ రికార్డును అందుకునే సినిమా రాలేదు. ప్రస్తుతం ఆయన జెట్ వేగంతో సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నారు. మారుతి దర్శకత్వంలో 'రాజాసాబ్', హను రాఘవపూడి దర్శకత్వంలో 'ఫౌజీ', మరోవైపు సందీప్‌రెడ్డి వంగా 'స్పిరిట్', ఇంకోవైపు ప్రశాంత్‌నీల్ 'సలార్ 2'. ఇక నాగ్ అశ్విన్ 'కల్కి 2' ఇలాగూ ఉంది. వీటిలో కొన్ని షూటింగ్ దశలో ఉంటే.. కొన్ని ప్రీప్రొడక్షన్ దశలో ఉన్నాయి. ఇదిలావుంటే.. ఈ వేగాన్ని మరింత ఉధృతం చేసే దిశగా ప్రభాస్ అడుగులేస్తున్నారు. కన్నడ సినీరంగంలో పేరెన్నికగన్న ప్రతిష్టాత్మక చిత్ర నిర్మాణ సంస్థ హెూంబలే ఫిల్మ్స్. ఇప్పటికే వారు నిర్మిస్తున్న 'సలార్ 2'లో నటిస్తున్నారు ప్రభాస్. ఈ సినిమా తర్వాత 'హెూంబలే' నుంచి వచ్చే మరో రెండు సినిమాల్లో ఆయన నటించేందుకు ఒప్పందం కుదిరింది. ఆ సినిమాలేంటి? దర్శకులెవరు? తదితర అంశాలపై త్వరలోనే క్లారిటీ రానుంది. అయిదు సినిమాలు ప్రస్తుతం నిర్మాణంలో ఉండగా, మరో రెండు సినిమాలకు ప్రభాస్ సైన్ చేయడం ఇప్పుడు చర్చనీయాంశమైంది.


Printed published and THUDI NAGARAJU printed at YESHASHWIN printers,D.NO.2-5-1/1 GHANDHI NAGAR, GODAVARIKHANI, peddapalli district,,,505209, TELANGANA, published at D.NO.,7-3-34, janagam, Village , govt HOSPITAL LINE, GODAVARIKHANI TOWN,Ramagundam, mandal , peddapalli district T.S.505209,Editor :THUDI NAGARAJU,TELTEL / 2023/88263, email :Nagaraju.thudi@gmail.com,cell 8985557050